

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 30 నవంబర్ 2025 పేజీలు : 04


# ఏసీబీ వలలో మున్సిపల్ ఆర్.ఐ.

- వి.ఎల్.టి కోసం ఏడు వేలు డిమాండ్



పట్టుబడిన ఆర్ఐ రామాంజనేయులు

**హిందూపురం టౌన్ నవంబర్ 29 ప్రభాతవార్త**

హిందూపురం మున్సిపల్ కార్యాలయంలోని రెవెన్యూ విభాగం ఇన్స్పెక్టర్ రామాంజనేయులు శనివారం అవినీతి నిరోధక శాఖ వలలో పడ్డాడు. హిందూపురం మున్సిపాలిటీ ముద్దిరెడ్డిపల్లికి చెందిన రవి అనే వ్యక్తి కాళీ జాగా పన్ను కోసం ఆర్ ఐ రామాంజనేయులను సంప్రదించాడు. విఎల్టి వేయాలంటే తనకు 7000 లంచం ఇవ్వాలని సదరు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికుమార్ను డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు రవి ఏసీబీ అధికారులకు సమాచారం అందించాడు. ఏసీబీ ఇన్చార్జి డిఎస్పి సోమన్న ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు రవికుమార్ నుంచి ఆర్ఐ రామాంజనేయులు మున్సిపల్ కార్యాలయం గేటు వద్ద లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి డిఎస్పి సోమన్న మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ పన్ను కోసం ఆర్ఐ రామాంజనేయులు లంచం డిమాండ్ చేశాడని దీంతో బాధితుడు ఏసీబీని సంప్రదించాడని తెలిపారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామాంజనేయులు కర్నూలు ఏసిబి కోర్టులో హాజరపరుస్తామని ఏసీబీ డిఎస్పి తెలిపారు. ఈ దాడుల్లో సీఐ అమీద్ ఖాన్, సిబ్బంది పాల్గొన్నారు.



మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ డి.ఎస్.పి సోమన్న

# కిలోమీటర్ రోడ్డు వేయలేని అసమర్థుడు ప్రకాష్‌రెడ్డి

- నూతనంగా నిర్మించిన తారురోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత



తారు రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



చీనీ పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే,అధికారలు

**ఆత్మకూరు నవంబర్ 29 ప్రభాతవార్త**

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక గ్రామంలో కూడా కిలోమీటర్ రోడ్డు వేయలేని అసమర్థుడు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు.మండల పరిధిలోని పి.కొత్తపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు,రైతున్నా-మీ కోసం నిర్వహించిన కార్యాక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.శనివారం కళ్యాణదుర్గం హైవే రోడ్డు నుంచి పి.కొత ్తపల్లి గ్రామానికి కోటి,25 లక్షలతో నిర్మించిన తారురోడ్డును,గ్రామంలో ఉపాధిహామీ పథకం నిధులతో నిర్మించిన సిమెంట్ రోడ్లును,ఆర్డీటీ సంస్థ సహకారంతో 5.40 లక్షల రూపాయలతో నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జపనీస్ టెక్నాలజీతో పి.కొత్తపలి ్ల గ్రామానికి కోటి రూపాయలతో నాణ్యతంగా తారురోడ్డును వేయడం జరిగిందని, గతంలో తెదేపా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మంజూరు అయి రోడ్డును నిర్మించే సమయానికి ఎన్నికలు జరిగి ప్రభుత్వం మారడంతో తెదేపా ప్రభుత్వంలో మంజూరైన రోడ్డు ఎక్కడ పనులు పూర్తి కాలేదని,తిరిగి తెదేపా పాలనలోనే రోడ్లును నిర్మించడం జరుగుతుందన్నారు.గత వైసీపీ పాలకులు వారి పాలనలో ఒక కిలోమీటర్లు రోడ్డు నిరి ్మంచలేదని మండిపడ్డారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పి.కొత్తపల్లి గ్రామంలోనే 165 మంది రైతులకు 16 లక్షల 50 వేలు రూపాయాలు రైతులకు అందాయన్నారు. ప్రస్థుతం అరటి రైతులు గిట్టుబాటు ధరలు లేవని ఆందోళన చెందుతున్నారని, అరటి రైతుల సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లామని మొక్కజోన్న,అరటి రైతులకు త్వరలోనే మంచి ప్రకటన ఉంటుందన్నారు.రైతులు వ్యవసాయాధికారుల సూచనలను పాటిస్తూ పంటలు సాగుచేసి మంచి దిగుబడులు సాధించాలని ఎమ్మెల్యే సూచించారు.అనంతరం రైతన్నా-మీ కోసంలో భాగంగా ఎమ్మెల్యే రైతు నారాయణస్వామి 8 ఎకరాల్లో సాగు చేసిన కంది పంటను పరంధామ అనే రైతు 5 ఎకరాల్లో సాగు చేసి చీనీ పంటలను పరిశీలించారు.రెండు పంటల్లో రైతులు అనుకున్నంత దిగుబడి రాలేదని ఎమ్మెల్యే వద్ద రైతులు వాపోయ్యారు.అన్నదాత సుఖీభవ పథకంపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు.బీసీ కాలనీ ప్రజలకు గ్రామంలో వాల్మీకీ విగ్రహం ఏర్పాటు చేసుకొనుకు కాలనీవాసులకు లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. గ్రామంలో కమ్యూనిటీ హాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు గ్రామ వాసులు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జి ధర్మ వరపు బాలాజీ,ఎంపిడిఓ లక్ష్మీనరసింహ,తహశీల్దార్ లక్ష్మీనాయక్, పి.యాలేరు సొసైటీ అధ్యక్షుడు కృష్ణమోహన్‌చౌదరి,శశాంక్‌చౌదరి,ఆత్మకూరు సర్పంచ్ వరలక్ష్మి,మండల తెదేపా నాయకులు సూరి, అక్కులప్ప, నియోజక వర్గ వాల్మీకీ సాధికార కమిటీ అధ్యక్షులు కందుల ఓబుళపతి, రాందాసు, అద్దెప్ప, అనంద్,వెంకటనారాయణ,బాబా,పూలఓబుళపతి,తదితర అధికారలు, నాయకులు పాల్గోన్నారు.

# ఆర్థిక ప్రగతికి విరివిగా రుణాలు అందించండి

- జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లాకలెక్టర్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



సమావేశానికి హాజరైన బ్యాంకర్లు, కన్సల్టెటవ్, రివ్యూకమిటీలు దృశ్యం

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లా ఆర్థిక ప్రగతికి బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ బ్యాంకర్లను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ, బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో జిల్లాలోని అన్ని బ్యాంకులకు రెండవ త్రైమాసికం ముగిసేనాటికి నిర్దేశించిన పలు రకాల ఋణ లక్ష్యాలను, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా ఆర్థిక ప్రగతిలో బ్యాంకర్ల భాగస్వామ్యం, సహకారం ఎంతైనా అవసరమన్నారు.జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షికంగా రూ.14051 కోట్ల రుణాలు అందజేయడం లక్ష్యమన్నారు. కాగా రెండవ త్రైమాసికం సెప్టెంబర్ 30వ తేదీ నాటికి జిల్లా క్రెడిట్ ప్లాన్ క్రింద రూ.10059 కోట్ల రుణాలు మంజూరు చేసి 71.50 శాతం ఆర్థిక ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. వ్యవసాయ రుణాలలో రూ.5071 కోట్లు మంజూరు చేసి 66.84శాతం, ప్రాధాన్యత రంగంలో రూ.7805కోట్లు మంజూరు చేసి 71.59 శాతం ప్రగతి సాధించారన్నారు.పుట్టపర్తి జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా. ఈ రంగంలో వ్యవసాయ,అనుబంధ రంగాలలో రుణాలను విరివిగా అందజేయాలన్నారు. సిసిఆర్సి రుణాలలో అనుకున్న మేర లక్ష్యాలను సాధించలేదని, ఇందులో నిర్దేశిత లక్ష్యాలను తప్పనిసరిగా అధిగమించాలన్నారు. ఇతర ప్రాధాన్యతా రంగాలలో భాగంగా ఎంఎస్ఎంఈ సెక్టార్ కు సంబంధించి రూ.843కోట్లు మంజూరు చేశారని, దీన్ని మరింత మెరుగుపరచాలని ఆర్బిఐ సూచించిన మేరకు రుణకల్పన ఉండాలని అన్ని బ్యాంకులకు సూచించారు. ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం ద్వారా ఇప్పటివరకు రూ.182 కోట్లు పంపిణీ చేశారని, అయితే శిశు, కిషోర్, తరుణ్, తరుణ్ ప్లస్ పథక్యాల అటు బ్యాంకర్లు ఇటు అధికారులు సమన్వయంగా రుణాలను పెంచేందుకు కృషి చేయాలన్నారు.సమావేశంలో శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయ ఆధారిత జిల్లాకు అన్ని విధాల ఆర్థిక రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధిలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలన్నారు. ఆమడగురు గ్రామాన్ని తాను దత్తతకు తీసుకున్నానని, అన్ని విధాల గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. సదరు గ్రామాన్ని సూర్యఘర్ పథకంలో ఒక మోడల్ రూపొందిస్తున్నామని, ఇందుకు అవసరమైన రుణాలను మంజూరు చేయాలని బ్యాంకర్లను కోరారు.సమావేశంలో ముందుగా జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ డిసిసి, డిఎల్ఆర్సి సమావేశం కు సంబంధించిన అజెండా వివరాలను, ఆయా అంశాలలో బ్యాంకుల సాధించిన ప్రగతిని కలెక్టర్ కి వివరించారు.ఈ సమావేశంలో స్థానిక శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు రమణ కుమార్, ఆర్బిఐ మేనేజర్, నాబార్డ్ ఏజీఎం, ఆర్సెట్టి ప్రతినిధి, వివిధ బ్యాంక్ మేనేజర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, డిక్కీ జోనల్ ప్రెసిడెంట్ కె వెంకటరమణ, డిఐఏ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా విభిన్న ప్రతిభావంతుల క్రీడల పోటీలు




క్రీడా పోటీల కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త**

అంతర్జాతీయ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవం 2025 డిసెంబర్ 3వ తేదీ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశాల ప్రకారం జిల్లా కలెక్టర్, అనంతపురం జిల్లా వారి ఆదేశాల మేరకు విభిన్న ప్రతిభా వంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ అనంతపురంలో విభిన్న ప్రతిభా వంతుల ఆటల పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభా వంతుల కార్పొరేషన్ చైర్మన్ గడుపుటి నారాయణ స్వామి, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ విచ్చేసి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ..విభిన్న ప్రతిభావంతులు ఎందులోను తీసిపోరని వాళ్ళల్లో ఆత్మస్థైర్యం పెంపొందించడానికి ఆటల పోటీలను నిర్వహిస్తున్నామని, వారికి విభిన్న ప్రతిభా వంతుల కార్పొరేషన్ ద్వారా అన్ని సహాయ పరికరాలు తప్పక అందిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విభిన్న ప్రతిభా వంతుల ఆటల పోటీలకు రావడం ఎంతో సంతోషకరంగా ఉందని, ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని పథకాలలో వారికి రావాల్సిన రిజర్వేషన్ తప్పక పాటించాలని కోరారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో విభిన్న ప్రతిభా వంతులకు అనుకూలంగా రాంప్స్, లిఫ్ట్ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని తెలిపారు. ప్రతి ఒక్కరు యుడిఐడి కార్డును తప్పక పొందాలని కోరారు. అలాగే జి.అర్చన మాట్లాడుతూ..వారిలో దాగి ఉన్న అసాధారణ ప్రతిభను వెలికి తీయడానికి ఇటువంటి క్రీడా పోటీలు ఎంతో ఉపకరిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన, బి.సి సంక్షేమ శాఖ కుష్బూ కొఠారి, మహిళ శిశు సంక్షేమ శాఖ అరుణ కుమారి, డిఎస్‌డిఓ మంజుల, విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమ శాఖ సిబ్బంది, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పి ధరలతో రైతులకు ఎరువులు అందించాలన్నదే లక్ష్యం

- ప్రతి నియోజకవర్గంలో గోడౌన్‌కు స్థలం కేటాయించామని కోరాం - డిసిఎంఎస్ అధ్యక్షులు నెట్టెం వెంకటేష్

**అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రతి నియోజకవర్గ కేంద్రంలో 50 సెంట్ల స్థలాన్ని గోడౌన్ల కోసం డిసిఎంఎస్‌కు అధికారులు కేటాయించాలని డిసి ఎంఎస్ అధ్యక్షులు నెట్టెం వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. డిసి ఎంఎస్ తరుపున గోడౌన్‌ను నిర్మించి వాటిలో ఎరువులు, ఇతర వాటిని నిల్వ చేసి ఎమ్మార్పి ధరలతోనే రైతులకు అందించాలనే ఆలోచనతో ఉన్నామని ఇందుకు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని సంబంధిత అధికారులు తగిన చొరవ తీసుకుని చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శనివారం ప్రభాతవార్తకు ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని అనంతపురంలో డిసిఎంఎస్ కార్యాలయ ప్రాంగణం వద్ద ఉన్న గోడౌన్ నుంచి ఈ ఏడాది ఎమ్మార్పి ధరలతో రైతులకు ఎరువులను పంపిణీ చేశామని, బయట మార్కెట్ కంటే తక్కువ రేటుతోనే ఎరువులు పంపిణీ చేస్తున్నామని రైతుల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో చేపట్టాలంటే డిసిఎంఎస్‌కు అవసరమైన గోడౌన్లు ఉండాలన్నారు. అందుకే రైతులకు వివిధ మేలైన చర్యలు తీసుకునేందుకు గోడౌన్ల నిర్మాణానికి ప్రభుత్వ స్థలాలను కేటాయించేందుకు జిల్లా కలెక్టర్లు, ఇతర రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతపురంలో ఈ ఏడాది యూరియా కూడా రైతులకు ఎమ్మార్పి ధరలతో పంపిణీ చేసినట్లు ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. యూరియాను రైతులకు పంపిణీ చేస్తున్న సమయంలో మా వద్ద స్టాక్స్ అయిపోయినప్పుడు ప్రముఖ న్యాయవాది మాకు 4 బస్తాల యూరియా కావాలని అడిగినప్పుడు బయట డీలర్ల దగ్గర ఆరా తీస్తే కొందరు ఎక్కువ ధరకు యూరియా అమ్ముతున్నట్లు మాదృష్టికి వచ్చిందన్నారు. ఇందులో భాగంగానే రైతుల సేవలో డిసిఎంఎస్ ఇంకా ఎక్కువ సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. డిసిఎంఎస్‌కు అనంతపురంతోపాటు తాడిపత్రి, కదిరి, ధర్మవరం, పెనుకొండ, హిందూపురం, కళ్యాణదుర్గంలో బ్రాంచ్‌లు ఉన్నట్లు ఆయన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. డిసిఎంఎస్ బ్రాంచ్‌లతోపాటు గోడౌన్లు ఉంటే ఇంకా ఎక్కువ రైతులకు సేవలందించేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. అదే విధంగా డిసిఎంఎస్ తరుపున విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసేందుకు, స్కూళ్లు, కాలేజీలు, హాస్టళ్లకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేసేందుకు వీలుగా డిసిఎంఎస్‌లను భాగస్వాములు చేయాలని అందుకు జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. డిసిఎంఎస్ తరుపున రైతులతోపాటు వివిధ వర్గాలకు మేలైన చర్యలు చేపట్టేందుకు తగిన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని డిసిఎంఎస్ చైర్మన్ నెట్టెం వెంకటేష్ తెలిపారు.



నెట్టెం వెంకటేష్ (ఫైల్‌ఫోటో)

# టీడీపీ నాయకుడి కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యేకి సన్మానం

- ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే అమిలినేని



ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబును సన్మానిస్తున్న కుటుంబ సభ్యులు

**అనంతపురం, నవంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో**

తెలుగుదేశం పార్టీ నాయకుడు, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుడు గన్నే పురుషోత్తం ఆకస్మికంగా మృతి చెందడంతో వారి కుమారుడి చదువు కోసం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పూర్తి బాధ్యత తీసుకుని కాలేజ్ ఫీజు మొత్తం చెల్లించారు. దీంతో తమ కుమారుడి చదువుకు సహకరించినందుకు పురుషోత్తం భార్య నిర్మల, సోదరి గంగరత్న కుమారుడు, కుమార్తె ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుని కలసి కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మాయికి కూడా చదువుకు అవసరం ఉంటే తప్పకుండా చదివిస్థానని భరోసా ఇచ్చారు. ఇక ఉదయం నుంచి ఎమ్మెల్యే కార్యాలయానికి వివిధ కారణాలతో వస్తున్న ప్రజల సమస్యలను వింటూ అక్కడికక్కడే అధికారులతో మాట్లాడుతూ.. వారి సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నారు.

# తుక్కు పట్టిన ఈ ఆటోలు..!

- ఆరేళ్లకు పైగా మూలన పెట్టడమే కారణం - ఒక్కో ఆటో విలువ రూ.2.6 లక్షలు

- అలా 40 ఆటోలు తుక్కు- తెలిసినా పట్టించుకోని రాష్ట్ర ఉన్నతాధికారులు

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త**

అధికారుల నిర్లక్ష్యంతో దాదాపు రూ.కోటి రూపాయలు విలువ చేసే ఈ ఆటోలు తుక్కు పట్టాయి. ఆరేళ్లకు పైగా మూలన పెట్టడంతో ఏమాత్రం వినియోగానికి పనికి రాకపోవడం గమనార్హం. ఎస్సీ కార్పొరేషన్ లో గత ఆరేళ్ల క్రితం ఎన్ఎస్ కే ఎఫ్ డీసీ పథకం కింద ఉమ్మడి అనంతపురం జిల్లాకు 350 ఈ ఆటోలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఒక్కో ఈ ఆటో విలువ రూ .2.6 లక్షలు. అందులో రూ. లక్ష రూపాయలను ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది. మిగిలిన రూ 1.6 లక్ష రూపాయలను లబ్ధిదారులు కంతులు వారీగా చెల్లించాలి. ఈ ఆటోలు గ్రామ పంచాయతీల్లో తడి, పొడి చెత్తను ఇంటింటా సేకరించి వాటిని డంపింగ్ యార్డ్ కు తరలించడానికి గ్రామపంచాయతీ ద్వారా అద్దె చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఆటోలు కోసం లబ్ధిదారుల నుండి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. మంజూరు అయిన 350 ఈ ఆటోలలో 310 ఈ ఆటోలను అధికారులు లబ్ధిదారులకు అందజేశారు. మిగిలిన 40 ఈ ఆటోలను లబ్ధిదారులు పలు కారణాల వలన వద్దు అని చెప్పడంతో మిగిలిపోయాయి. మిగిలిన వాటిని అధికారులు ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం వెనుక ఉన్న కాళీ ప్రదేశంలో ఉంచడం జరిగింది. అప్పుడు ఎన్నికలు కోడ్ రావడంతో పంపిణీ ఆగిపోయింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ ఆటోలను పట్టించుకోలేదు. దీంతో అవి ఆరేళ్లకు పైగా మూలన పెట్టడంతో ఎండకు ఎండి, వానకు తడిసి పోవడం వలన ప్రస్తుతం తుక్కు పట్టి వినియోగానికి పనికి రావడం లేదు. అంతేకాకుండా బ్యాటరీలు కూడా డెడ్ అయ్యాయి. ఇటీవల పంచాయతీ అధికారులు ఈ ఆటోలను పరిశీలించగా ఇవి వినియోగానికి పనికిరావు అని తేల్చి చెప్పడం జరిగింది. ఇలా తుక్కు పట్టిన 40 ఈఆటోలు విలువ దాదాపు రూ. కోటి రూపాయలు ఉంటుంది. ఈ ఆటోలను ఏమి చేయాలని జిల్లా అధికారులు రాష్ట్ర అధికారులకు లెటర్ కూడా రాయడం జరిగింది. అయితే రాష్ట్ర ఉన్నతాధికారుల నుండి ఇప్పటివరకు ఎలాంటి ఆవేశాలు రాకపోవడంతో అవి నేటికి తుక్కు పడుతూనే ఉన్నాయి. కనీసం ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి తుక్కు పట్టిన ఈ ఆటోలను వినియోగంలోకి తీసుకువచ్చి అర్హులైన లబ్ధిదారులకు జీవనోపాధి కోసం పంపిణీ చేయాలని ఎస్సీ ప్రజలు కోరుతున్నారు. అయితే దీనిపైన ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.తుక్కు పట్టిన మాట వాస్తవమే: ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముకుంద గత ఆరేళ్ల క్రితం ఎన్ఎస్ కే డీసీ పథకం కింద 350 ఈఆటోలు మంజూరు అయ్యాయి. ఇందుకు దరఖాస్తులు కూడా వచ్చాయి. అందులో 310 ఈ ఆటోలను లబ్ధిదారులకు పంపిణీ చేశాము. మిగిలిన 40 ఈఆటోలను లబ్ధిదారులు తీసుకోలేదు. దీంతో వాటిని మా కార్యాలయం వెనుక ఉన్న కాళీ ప్రదేశంలో పెట్టడం జరిగింది. అవి ప్రస్తుతానికి తుక్కు పట్టాయి. ఇదే విషయాన్ని రాష్ట్ర ఉన్నతాధికారులకు తెలియజేశాము. తదుపరి ఆదేశాలు ప్రకారంగా చర్యలు తీసుకుంటాము.



# 19 పరిశ్రమలకు రూ.4.43కోట్లు రాయితి

- నూతన పరిశ్రమలకు అనుమతులు వేగవంతం మంజూరుచేయండి - జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, హాజరైన సంబంధిత అధికారులు

**పుట్టపర్తి (కలెక్టరేట్), నవంబరు 29, ప్రభాతవార్త**

శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా పెట్టుబడి, వడ్డీ, విద్యుత్, సేల్స్ టాక్స్ మరియు స్టాంప్ డ్యూటీ తదితర రాయితీల కింద 19 పరిశ్రమలకు 4.43 కోట్ల రాయితీ మంజూరు కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ తెలియజేశారు.శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పారిశ్రామిక ఎగుమతులు ప్రోత్సాహక కమిటీ సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా పరిశ్రమల స్థాపన సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అనుమతులకు చేసుకున్న దరఖాస్తులను కలెక్టర్ సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పరిశ్రమలకు నిర్ణీత కాల వ్యవధిలోగా అనుమతులను వేగవంతంగా మంజూరు చేయాలని జిల్లా అధికారులకు సూచించారు. ఇటీవల విశాఖపట్నం నందు జరిగిన సిఐఐ వారి పెట్టుబడుల సదస్సు ద్వారా జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ఆరు పరిశ్రమల వారు ముందుకు వచ్చారని వారికి అన్ని రకాల తోడ్పాటు అందజేయాలని సూచించారు. ఏపీఐఐసీకి సంబంధించిన వివిధ పరిశ్రమల స్థాపనకు గాను భూమిని కేటాయింపులపై కూడా సమావేశంలో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం స్టార్టప్ మరియు ఎంఎస్ఎంఈ ఎకో సిస్టం ను బలోపేతం చేయడానికి హచ్ అండ్ స్పోక్ మోడల్లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను అమరావతిలో ప్రారంభించిందని, ఈ క్రమంలో ప్రాంతీయంగా మన సత్యసాయి జిల్లాకు సంబంధించి జేఎన్టీయూ అనంతపురం క్యాంపస్ లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను స్థాపించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతంలో విద్యార్థులు ఇన్నోవేటర్లు ప్రారంభ దశ ఎంటర్ ప్రేన్యూర్లకు ప్రాధాన్యతగా ఇన్నోవేషన్, ఎంటర్ప్రెన్యూర్ షిప్ సపోర్టు కేంద్రంగా పనిచేస్తుందని చెప్పారు. అంతేగాక అనుబంధ పరిశ్రమలుగా కియా మోటార్స్, భారత్ ఫోర్జ్, జెఎస్డబ్ల్యూ, రేమాండ్స్ సపోర్టుకు అనుబంధ కళాశాలలుగా జేఎన్టీయూ విశ్వవిద్యాలయం మరియు కేంద్రీయ విశ్వవిద్యాలయం చేయూతనందిస్తాయన్నారు. ప్రస్తుతం స్పార్క్, ఫ్యూచర్ ఫౌండర్స్, క్యాటలిస్ట్, వెలాసిటీ ల్యాబ్ అను నాలుగు ప్రోగ్రాముల ద్వారా యువతకు చేయూతనందిస్తున్నట్లు సంబంధిత అధికారులు కలెక్టర్‌కు వివరించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ వెబ్ www.rtih.co.in. ఆసక్తిగల భవిష్యత్తు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, యువత పై ప్రోగ్రాములను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజరు జె నాగరాజు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నాగ కుమార్, ఎల్‌డిఎం రమణ కుమార్, డిఆర్‌డిఏ పిడి నరసయ్య, జిల్లా పంచాయతీ అధికారి సమత, ఆర్టిఐహెచ్ అధికారి పీవీ ప్రతాపరెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ అధికారి, డిక్కీ జోనల్ ప్రెసిడెంట్ కె వెంకటరమణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోరం లేక మున్సిపల్ అత్యవసర సమావేశం వాయిదా

కళ్యాణదుర్గం, నవంబర్ 29 ప్రభాతవార్త



మున్సిపాలిటీ అత్యవసర సమావేశానికి గైర్హాజరైన కౌన్సిలర్ల దృశ్యం

కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అత్యవసర సమావేశానికి కౌన్సిలర్లు హాజరు హాజరు కాకపోవడంతో కోరం లేక అత్యవసర సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఇంచార్జ్ మున్సిపల్ చైర్మన్ హరిజన తిమ్మప్ప తెలిపారు. ఇంటి, కుళాయి పన్నుల అంశంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేస్తూ కౌన్సిలర్లకు ఒకరోజు ముందు అజెండా కాపీలను అందజేశారు. అజెండా కాపీలను ముందస్తుగా అందజేయక పోవడంతో సమావేశానికి హాజరు కాలేకపోతు న్నామని పలువురు కౌన్సిలర్లు పేర్కొన్నారు. గ్రామంలో తాగునీటి సమస్యలు ఉన్నాయని వైసీపీ కౌన్సిలర్లు ఫోన్ చేస్తే గ్రామంలో తాగునీటి సమస్యలు ఉన్నాయని వైసీపీ కౌన్సిలర్లు ఫోన్ చేస్తే మున్సిపల్ కమిషనర్ స్పందించడం లేదని వైసీపీ కౌన్సిలర్లు లక్ష్మన్న గోపారం శ్రీనివాసులు కమిషనర్ వంశీ భార్గవ్ తో వాదనకు దిగారు. ఈ నేపథ్యంలో 24 మంది కౌన్సిలర్లు ఉండగా కేవలం 7 మంది మాత్రమే అత్యవసర సమావేశానికి హాజరు కావడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఇన్చార్జి చైర్మన్ తిమ్మప్ప ప్రకటించారు.

## చట్టాలపై అవగాహన పెంచుకోండి

కనేకల్లు నవంబర్ 29 ప్రభాతవార్త



ఎస్సీ ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

కణేకల్లు మండల కేంద్రం నందు గల సంజయ్ నగర్ నందు ఎస్సీ కాలనీ కాలనీ నందు సివిల్ రైట్స్ డే సందర్భంగా ఎస్సీ ఎస్టీ సభ్యులకు చట్టాలపై పోలీసు మరియు రెవెన్యూ అధికారులు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఎస్సీ ఎస్టీ వారికి ఉన్న హక్కులను, వారు పొందవలసిన హక్కుల గురించి తెలియచేస్తూ, ఎస్సీ కాలనీ యందు వారికి ఏమైనా సమస్యలు ఉంటే వాటిని సంబంధిత అధికారులకు తెలియజేయలన్నారు. ఈ సమావేశంలో తాసిల్దార్ కనేకల్ బ్రహ్మయ్య, ఎంపీడీవో విజయసింహారెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ నాగ మధు వీఆర్వో పవన్ ,సంజయ్ నగర్ ఎస్సీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## డివిజనల్ స్థాయికి ఎంపికైన ఉపాధ్యాయులు



డివిజనల్ స్థాయి ఎంపికైన ఉపాధ్యాయులు

గుమ్మఘట్ట నవంబర్ 29 ప్రభాతవార్త

రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు పురుషుల ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాళ్లకేర నందు ఈరోజు టీచర్ల మధ్య పోటీ కండక్ట్ చేసి వాళ్లలో ప్రతిభ ఆధారంగా గుమ్మగట్ట మండలం ఉపాధ్యాయుల క్రికెట్ టీం తీయబడినది ఈ క్రికెట్ టీం కళ్యాణ్ దుర్గం డివిజనల్ స్థాయి డిసెంబర్ 13వ తేదీ 14వ తేదీ లలో జరిగే 11 మండలాల మధ్య పోటీ నిర్వహిస్తారు అందులో గెలుపొందిన టీము జిల్లా స్థాయికు వెళుతుంది దీనికి ముఖ్య అతిథిగా ఎంఈఓ సోమశేఖర్ హాజరై పోటీలు ప్రారంభించారు మరియు తాళ్లకేర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రాజు మరియు ఉపాధ్యాయ బృందం మరియు మండలంలోని ఉపాధ్యాయులు మరియు వీరాపురం పిడి సుకుమార్ మరియు తాళ్లకెర వ్యాయామ ఉపాధ్యాయుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది

## ఉత్సాహంగా ఉపాధ్యాయుల క్రీడా పోటీలు

కంబదూరు ,నవంబర్ 29, ప్రభాతవార్త



క్రీడా పోటీల్లో డివిజన్ స్థాయికి ఎంపికైన జట్లు

కంబదూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలు శనివారం ఉత్సాహంగా జరిగినట్లు మండల విద్యాధికారులు ఉమాపతి, మదన్మోహన్ మీడియాకు తెలిపారు. పురుషులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని క్రికెట్ నుంచి 16 మంది పురుషులను, త్రో బాల్ కు 12 మంది మహిళలను మండల స్థాయి జట్టుగా ఎంపిక చేసి నియోజకవర్గ స్థాయిక్రీడా పోటీలకు పంపుతున్నట్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమర్నాథ్, మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ సంజీవరాయుడు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు అప్సర్,లలితమ్మ, వరలక్ష్మి శివయ్య ,దాదావలి ,భాస్కర్ పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు -సిడిపిఓ

బ్రహ్మ సముద్రం నవంబర్ 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని బైర సమ్మద్ర గ్రామము నందు వీపులపర్తి సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలకు సిడిపిఓ ప్రసన్న లక్ష్మీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించ బడింది ఈ సందర్భంగా కార్య కార్య కర్తలకు సూచిస్తూ ప్రతి అంగన్వాడీ కార్యకర్త పుట్టిన బిడ్డ నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ఖచ్చితమైన ఎత్తు బరువు నమోదు చేయాలి, లోప పోషణ స్థితులను తెలిపే ఎటువంటి స్టైంటింగ్ వేస్టింగ్ అండర్ వెయిట్‌లలో పిల్లలు ఎవరైనా ఉంటే వారిని కచ్చితంగా నమోదుచేయాలని వారి కుటుంబ సభ్యులకు వారి ఆరోగ్య స్థితి పట్ల అవగాహన కల్పించాలి, అంగన్వాడీ కార్యకర్త ప్రతినెల 1వ తేదీ నుంచి బరువులు ఎత్తులు చూడాలి పదవ తేదీ లోపు ఖచ్చితమైన బరువు ఎత్తులను నమోదు చేసుకోవాలి, అంగన్వాడీ కార్యకర్త ఆన్లైన్లో అటెండెన్స్ కి ఫిజికల్ అటెండెన్స్ కి సమానం ఉండాలి అంగన్వాడీ కార్యకర్త మరియు ఆయా 9లోపు అంగన్వాడికేంద్రంలో ఉండాలి సమయపాలన పాటించకపోతే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాము, మరియు పిల్లల ఎత్తు బరువుల్లో నిర్లక్ష్యం వహించినా కూడా చర్యలు తప్పవు,మెనూ ప్రకారం ప్రతీ రోజు పిల్లలకి పూర్వప్రాథమిక విద్యాకార్యక్రమాలు మరియు భోజనం అందించాలి, ప్రతినెల ప్రతినెల మొదటి బుధవారం మరియు మూడవ బుధవారం కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్ నిర్వహించాలి నెలలో నాలుగవ శనివావారం ఈ సి సి ఈ డే నిర్వహించాలి. ప్రధానమంత్రి మాతృ వందన యోజన కింద లబ్ధిదారులను నమోదు చేసే విషయంలో అలసత్వం ఉండరాదు. ఆదేశించారు ఈ కార్య క్రమంలో సి డి పి ఓ ప్రసన్న లక్ష్మీ.సూపర్ వైజర్ రామాంజీ నమ్మ. అంగన్ వాడి కార్య కర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ

## ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

బెలుగుప్ప, నవంబర్ 29 ప్రభాతవార్త



ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యాలు



బెలుగుప్ప మండలం ఉపాధ్యాయుల క్రికెట్ (పురుషులకు), త్రో బాల్ (మహిళలకు) క్రీడా పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. మండలంలోని వివిధ యాజమాన్య పాఠశాలల నుండి క్రికెట్‌కు పురుష ఉపాధ్యాయులు 45 మంది పాల్గొన్నారు. త్రోబాల్‌కు మహిళా ఉపాధ్యాయినీలు 15 మంది పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా గుత్తిడివిజనల్ ఉపవిద్యాశాఖాధికారి ఎంఈఓ-1 పాటిల్ మల్లారెడ్డి, మల్లికార్జున, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎంఈఓ-2 హరికృష్ణ, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, లక్ష్మినారాయణ, టిడిపి లీడర్ ఎర్రగుడి, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వము ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించి వారి ప్రతిభను వేలుపలకు తీసి డివిజనల్, జిల్లా, జోనల్, రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించి ఉపాధ్యాయులకు కూడా క్రీడా పోటీలు నిర్వహించడం శుభ పరిణామన్నారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులు డిసెంబర్ 13, 14వ తేదీలలో జరిగే డివిజనల్ పోటీలలో 11 మండలాలతో తలపడతారు. మహిళల త్రోబాల్ పోటీల ఎంపికలకు 15 మంది మహిళా ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## సంప్రదాయ వంటకాలే ఆరోగ్యదాయకం..

### కెజీబీవీ ప్రిన్సిపాల్ లలిత విద్యార్థులకు సూచన

శెట్టూరు, నవంబర్ 29 ప్రభాతవార్త



విద్యార్థులు తయారు చేసిన వంటకాలను పరిశీలిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని స్థానిక కేజీబీవీ బాలికల పాఠశాలలో ఆపాఠశాల ప్రిన్సిపాల్ లలిత ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు భిన్నరుచుల సమ్మేళనంతో ఫుడ్ ఫెస్టివల్ 2025 నిర్వహించారు. విద్యార్థులే స్వయానా రకరకాల వంటలతోపాటు చిరు తిండ్లను తయారు చేసి ఆవంటకాలతో ఎగ్జిబ్యూషన్ ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు నూనె లేని జొన్నరొట్టె, రాగిరొట్టె, నువ్వుల ఉండలు, సాములఉండలు, పెసర ఉండలు,వంటి సంప్రదాయ వంటకాలుప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏపిటిఎఫ్ 1938 నూతన కార్యవర్గం ఎన్నిక



ఏపిటిఎఫ్ నూతన కార్యవర్గం ఎంపికైన దృశ్యం

చిలమత్తూరు, నవంబర్ 29 ప్రభాతవార్త

చిలమత్తూరు మండల పరిధిలోని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 సంఘానికి ఆ సంఘ ఉపాధ్యాయులు శనివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఏపిటిఎఫ్ 1938 సంఘ సభ్యులు కొడికొండ పాఠశాలలో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యాయ సమస్యలపై సమిష్టిగా పోరాడాలని తీర్మానించారు. మండల గౌరవ అధ్యక్షునిగా కె.నరసింహప్ప, అధ్యక్షునిగా సి.విశ్వనాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్.బాబాజాన్ ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి కొడికొండ జెడ్‌పిహెచ్ఎస్ హెడ్మాస్టర్ నంజుండప్ప, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు కె.గోపాల్‌రెడ్డి, మండల సీనియర్ ఉపాధ్యాయులు అలీముల్లా, తిరుపాల్‌నాయక్, వి.సుందర్‌రాజు, బి.పాపిరెడ్డి, కె.అతావుల్ల, దూప్లానాయక్, సోమశేఖర్‌రెడ్డి, చిన్న మాబూసాబ్, రాఘవేంద్ర, మల్లేష్, మాదమ్మ, గిరిజ, జ్యోతిలక్ష్మి, సుగుణ, స్వర్ణలత, వెన్నెల, హిమజా, అశ్విని, దీప, కొడికొండ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధికి రైతన్న మీకోసం కార్యక్రమం

లేపాక్షి, నవంబర్ 29 ప్రభాతవార్త



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

రైతుల అభివృద్ధికి రైతన్న మీకోసం కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఏడిఏ కృష్ణయ్య, జిల్లా వ్యవసాయాధికారి రాముానాయక్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన లేపాక్షిలో ఏఒ శ్రీలత అధ్యక్షతన రైతన్న మీకోసం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రైతులు గిట్టుబాటు ధర ఉన్న పంటలనే పండించే విధంగా రైతు సేవా కేంద్రం సిబ్బంది రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రైతులందరూ ఒకే పంట వేస్తే గిట్టుబాటు ధర కష్టంగా ఉంటుందన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులతో వ్యవసాయం చేయడం వల్ల పంటల దిగుబడి బాగుంటుందని అధికారులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## గుత్తిలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ జన్మదిన వేడుకలు

గుత్తి, నవంబర్ 29 ప్రభాతవార్త



మున్సిపల్ చైర్‌పర్సన్ కేక్ కట్ చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో శనివారం గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి జన్మదిన వేడుకలను వైకాపా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీ చౌక్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఒకరికొకరు స్వీట్లు పంచుకున్నారు. అనంతరం కోటపై వెలసిన హజరత్ సయ్యద్ వలి ఖాదరి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు గావించారు. ఆయన ఆయురారోగ్యాలతో ప్రజానీకానికి అందుబాటులో ఉండాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూరుబీ, పార్టీ కన్వీనర్లు మధుసూదన్‌రెడ్డి, గంగరాజు, మాజీ కన్వీనర్లు హుస్సేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు నజీర్, వరదరాజులు, రమణ, శివ, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్‌యాదవ్, రాష్ట్ర కార్యదర్శి సివి రంగారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్యయాదవ్, నాయకులు సుభాష్‌రెడ్డి, మహమ్మద్‌షఫీ, జీపు రమణ, బేడల రాముడు, దస్తగిరి, సూర్యనారాయణరెడ్డి, రఘునాథరెడ్డి, మున్వర్, డిష్ అన్వర్, అబ్దుల్, బ్రహ్మకుమార్, వెల్డింగ్ రౌఫ్, తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

### రెవిన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు

కళ్యాణదుర్గం రూరల్ నవంబర్ 29 ప్రభాతవార్త



పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

పౌర హక్కులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు పేర్కొన్నారు ఆయన రూరల్ మండల పరిధిలోని గూబన పల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల జాతుల అత్యాచార నిరోధక చట్టం, 1989 చట్టాలను పరిరక్షించుకోవడం మన బాధ్యతన్నారు. గ్రామం నందు సివిల్ రైట్స్ డే ను ఎస్సీ కాలనీలో సాయంత్రం గ్రామాన్ని సందర్శించి స్థానిక ప్రజలతో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కల్పించారు. తహసిల్దార్ భాస్కర్ మాట్లాడుతూ భవిష్యత్ తరాల ఆధునిక కాలంలో ఏఐ యుగంలో అడుగుపెట్టిన దళిత ప్రజలు ఎస్సీ, ఎస్టీ చట్టాలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని నేటి యువత కొంత సమయాన్ని కేటాయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్. సీఐ హరినాథ్ తదితరులతో పాటు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం.. మార్కెట్ యార్డ్ చైర్మన్



ఉపాధ్యాయుల క్రీడలను ప్రారంభిస్తున్న మార్కెట్ యార్డ్ చైర్మన్

డి.హిరెహాళ్ నవంబర్ 29 ప్రభాతవార్త

క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతోందని ఉపాధ్యాయులు క్రీడల పట్ల ఆసక్తి పెరిగితే అది విద్యార్థులకు అన్ని విధాల ప్రయోజనమని రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ యు.హనుమంత రెడ్డి పేర్కొన్నారు. శనివారం



గోపాల్ పోటీలను ప్రారంభిస్తున్న మార్కెట్ యార్డ్ చైర్మన్

డి.హిరెహాళ్ మండలం సోమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆయన ఎంపీడీవో దాస్ నాయక్, ఎంఈఓలు వేణుగోపాల్, సనోవర్ భాష, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయుల తో కలిసి విద్యాశాఖ, సమగ్రశిక్ష పర్యవేక్షణలో నిర్వహిస్తున్న క్రీడలను ఆయన ప్రారంభించారు. క్రీడల పోటీలను పురస్కరించుకొని సోమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు క్రీడ పోటీల్లో భాగంగా క్రికెట్, త్రో బాల్ ఆటలను మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలను మార్కెట్ యాడ్ చైర్మన్ టాస్ వేయడంతో ఉపాధ్యాయునిలు త్రోబాల్, ఉపాధ్యాయులు క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం మార్కెట్ యార్డ్ చైర్మన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఉపాధ్యాయ, ఉపాధ్యాయునియులు క్రీడా పోటీల్లో పాల్గొనడం జరిగిందని క్రీడలు మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యానికి మంచిదన్నారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి వరకు క్రీడల్లో విజయం సాధించి మండలం పేరు తీసుకురావాలని ఇలాంటి క్రీడలను విద్యార్థులకు పూర్తిగా ఆటలు ఆడించి ముందుకు వెళ్లాలని ఆయన ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పులకుర్తి, మురిడి, హీరేహాళ్, సోమలాపురం, నాలుగు క్లస్టర్ల నుండి వచ్చిన ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు, ఎంపిటీసీ మొండి మల్లికార్జున, టిడిపి నాయకులు మాజీ మండల కన్వీనర్ అంగడి రాజశేఖర్, తెదేపా నాయకులు కురుబ శంకర్, గుడ్డం బసవరాజు, నాగలాపురం మల్లికార్జునగౌడ్, విశ్రాంతి ఆర్మీ ఉద్యోగి గోపాల్ రెడ్డి, మాజీ క్రీడాకారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ జన్మదిన వేడుకలు

గుంతకల్లు, నవంబర్ 29 ప్రభాతవార్త



కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

వైఎస్ఆర్‌సిపి మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో అభిమానులు, నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. 14వ వార్డు నాయకులు మద్దికెర ప్రతాప్ ఆధ్వర్యంలో అమృత వర్షిని బాల కళ్యాణ ఆశ్రమంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బాలలకు అన్నదానం చేశారు. అలాగే ప్రభుత్వాసుపత్రిలో కురుబ మాలింగ ఆధ్వర్యంలో వైవిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు. 9వ వార్డు ఇన్‌చార్జ్ మహమ్మద్ ఆధ్వర్యంలో అనాథలకు భోజనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, యువ నాయకులు మంజునాథ్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజనేయులు, నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా పై బిఎల్ఓ లకు శిక్షణ కార్యక్రమం



మాట్లాడుతున్న తహసీల్దార్ జీ.వి. ప్రసాద్.

కనగానపల్లి నవంబర్ 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నందు శనివారం తహసిల్దార్ జీ.వి. ప్రసాద్ ఆధ్వర్యంలో బి ఎల్ ఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ జీ.వి. ప్రసాద్ బిఎల్ఓ లను ఉద్దేశించి మాట్లాడుతూ 2002 సం"ఓటర్ జాబితాను అలాగే ప్రస్తుతం 2025సం" ఓటర్ జాబితాలోని ఫ్యామిలీ మ్యాపింగ్ చేసి ఒకే చోట వారి కుటుంబ సభ్యులందరి ఓట్లు ఉండే విధంగా అనుసంధా చేయాలని తద్వారా ఓటు వేసేటప్పుడు వారికి ఇబ్బంది లేకుండా చేసే బాధ్యత ప్రతి బిఎల్వోలపై ఉందని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ దేవపుత్ర, వీఆర్వోలు ప్రభాకర్ రావు, మారుతి ప్రసాద్, చెన్నకేశవులు, రాజప్ప, మోహన్, పెద్దన్న, శ్వేత, రమాదేవి బి ఎల్ వో లు శరత్ బాబు, శర్వేశ్వర్ రెడ్డి, పసుపుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ దళాల పతాక దినోత్సవం నిధికి విరివిగా విరాళాలు ఇవ్వండి

### - జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్



కార్‌ఫ్లాగ్, స్టిక్కర్‌లను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్, అధికారులు

పుట్టపర్తి (కల్చరల్), నవంబర్ 29, ప్రభాతవార్త

దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన సైనికుల కుటుంబాల సహాయార్థం సాయుధ దళాల పతాక దినోత్సవం నిధికి విరివిగా విరాళాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ పిలుపునిచ్చారు.శనివారం స్థానిక కలెక్టరేట్ లోని తన ఛాంబర్ నందు జిల్లా సైనిక సంక్షేమ శాఖకు సంబంధించి డిసెంబర్ 7, 2025 సాయుధ దళాల ఫ్లాగ్ డే సంక్షేమ నిధికి సంబంధించిన కార్ ఫ్లాగ్ లను, స్టిక్కర్లను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మన సాయుధ దళాలు దేశ సరిహద్దులలో 24 గంటలు పహారా కాస్తు దేశ రక్షణలో సేవ చేస్తున్నారని, సైనికులు, మాజీ సైనికులు యుద్ధ సమయంలోనూ, విపత్తు సమయంలోనూ, శాంతి సమయంలోను దేశానికి అండగా ఉంటున్నారని వారికి మనం అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి పి. తిమ్మప్ప కలెక్టర్ కి వివరిస్తూ కార్ ఫ్లాగ్ లు 5000 స్టిక్కర్లు, 3500 అందుబాటులో ఉంచడం జరిగిందని, కార్ ఫ్లాగ్ ఒకటికి ఐదు రూపాయలుగా, స్టిక్కర్ ఒక్కొక్కటి రెండు రూపాయలు గా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. అందరూ విరివిగా కొనుగోలు చేసి సహకరించాలని, సాయుధ దళాల పతాక దినోత్సవంనకు విరివిగా స్వచ్ఛందంగా విరాళాలను కింద తెలిపిన అకౌంటుకు జమ చేయగలరని కోరారు. గత సంవత్సరం ఆరు లక్షల 68 వేల రూపాయలు విరాళాలు సేకరించడం జరిగిందని వారు పేర్కొన్నారు.జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి, అనంతపురము, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తి.ది వ్ని: 62076956433 ।నీలీది దివీదిని: శీతీ।వి0021438లకు నేరుగా విరాళాలు అందించవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సిహెచ్. పురుషోత్తం, సైనిక సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గండికోట కాషాయ దళంలో లక్కీ

### - మంత్రి సత్యకుమార్‌యాదవ్, ఎమ్మెల్యే పార్థసారథితో లక్ష్మినారాయణ భేటీ



మంత్రి సత్యకుమార్‌యాదవ్‌తో చర్చిస్తున్న లక్ష్మినారాయణ

గోరంట్ల, నవంబర్ 29 ప్రభాతవార్త

జమ్మలమడుగు నియోజకవర్గంలోని గండికోటలో జరిగిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాల్లో గోరంట్ల బిజెపి అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథిలు హాజరైన నేపథ్యంలో వారిని గోరంట్ల బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ ప్రత్యేకంగా కలిసి పలు విషయాలపై చర్చించినట్లు తెలిపారు.

## బాబయ్య స్వామి ఉరుసు విజయవంతం చేయడం అందరి బాధ్యత

### ఆర్డీవో ఆనంద్ కుమార్ డిఎస్పి నర్సింగప్ప, కమిషనర్ సతీష్ కుమార్




బాబాయ్ స్వామి ఉరుసు నిర్వహణపై అధికారుల సమావేశం

పెనుకొండ నవంబర్ 29 (ప్రభాతవార్త)

ప్రఖ్యాతిగాంచిన శ్రీబాబాయ్య స్వామి ఉరుసు మహోత్స వాన్ని విజయవం తం చేయడం అందరి బాధ్యత అని ఆర్డిఓ ఆనంద్ కుమార్, డిఎస్పీ నర్సింగప్ప, కమిష నర్ సతీష్ కుమార్ లు పేర్కొన్నారు. శనివారము ఆర్డీవో కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ఆర్డీవో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ శ్రీబాబయ్యస్వామి ఉరుసుకువచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నిఏర్పాట్లుచేయాలని ఇందులోభాగంగా మంచి నీరు, విద్యుత్, పరిసరాలు పరిశుభ్రత తదితర ఏర్పాట్లు చేయాలని సూచిం చారు. ఇతర రాష్ట్రాల నుండి యువత పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలపై ఉరుసుకు వస్తుంటారని అలాంటివారు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. పిల్లలను ఉరుసకు పంపే సమయంలో ద్విచక్ర వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో అదే రీతిలో చోరీలు జరుగుతుంటాయని వాటి పై నిఘా ఉంచాలని పోలీస్ శాఖకు తెలిపారు. చిన్నపిల్లలు తప్పిపోతే వెంటనే వారి ఆచూకీ కనుక్కొని తల్లిదండ్రులకు అప్పగించే విధంగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో సిఐ రాఘవన్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ స్వాతి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కిటకిటలాడుతున్న కనేకల్ సచివాలయాలు

కనేకల్లు నవంబర్ 29 ప్రభాతవార్త

ఇళ్ల పట్టాల దరఖాస్తుల రద్దీపై తనిఖీ చేసిన డిప్యూటీ ఎంపీడీవో చంద్రమోళి శనివారం సందర్శించారు రాష్ట్రంలోని ఇళ్ల పట్టాల దరఖాస్తు నమోదు ప్రక్రియ వేగవంతం కావడంతో చివరి తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో, కనేకల్ పట్టణంలోని సచివాలయాలు భారీ రద్దీతో కిటకిటలాడుతున్నాయి. నవంబర్ 30 చివరి తేదీ కావడంతో శనివారం కూడా ప్రజలు భారీగా సచివాలయాలను ఆశ్రయించారు. ఉదయం నుంచే మహిళలు, యువతీయువకులు పెద్ద సంఖ్యలో క్యూ లైన్లలో నిలబడి దరఖాస్తులు సమర్పించారు. దీంతో సచివాలయాల పరిసరాలు జనసందోహంతో సందడిగా మారాయి.గంటల తరబడి వేచి ఉండాల్సి రావడంతో కొంత అసౌకర్యం ఎదురైనా, ఇళ్ల పట్టాలు పొందాలనే ఆసక్తి ప్రజల్లో స్పష్టంగా కనిపించింది.




సచివాలయాలను సందర్శించిన డిప్యూటీ ఎంపీడీవో

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి జన్మదినోత్సవ వేడుకలు



కేక్‌ను కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

**పామిడి, నవంబర్ 29 ప్రభాతవార్త**

వైసీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులు అభిమానుల మధ్య వై.వెంకట్రామిరెడ్డి జన్మదినోత్సవ కేక్‌ను కట్ చేశారు. ఈసందర్భంగా పెమ్మక చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకట్రామిరెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూనే ప్రజాభ్యున్నతికి పాటుపడ్డారని ఈక్రమంలో పామిడి అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. పామిడి మండలంతో వై.వెంకట్రామిరెడ్డికి ప్రత్యేకమైన అనుబంధం ఉన్నదని ఇక్కడి వారంతా ఎలాంటి సమస్యలను తీసుకెళ్ళినప్పటికీ ఆయన తక్షణం స్పందించి పరిష్కరించటం జరిగిందన్నారు. వై.వెంకట్రామిరెడ్డి రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆయనకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని దేవున్ని వేడుకుంటున్నట్లు తెలియజేశారు. రాబోయేది వైసీపీ ప్రభుత్వమే అంటూ గుంతకల్లుపై మరోసారి పార్టీ జెండాను ఎగురవేసి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా వై.వెంకట్రామిరెడ్డిని ఎమ్మెల్యేగా చేయటానికి సైనికుల్లా ముందుకెళ్తామన్నారు. వైసీపీ పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్‌రెడ్డి, నాయకులు పార్వతీశ్వర్‌రెడ్డి, సల్లావుద్దీన్, పి.కొండాపురం నరశింహ, ఖాసీం, తుల్లాబాయ్, అనుంపల్లి సూరి, రామచంద్ర పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

**అనంతపురం,క్లాక్ టవర్, నవంబర్ 29 ప్రభాతవార్త**

అనంతపురంలోని అనంతపురం స్పోర్ట్స్ విలేజ్‌లోని ఆడిటోరియంలో నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎలక్టోరల్ అధికారి బిఆర్ ఈశ్వర్ కొత్త కమిటీకి డిక్లరేషన్ ఫారంలను ప్రకటించి జారీ చేశారు మరియు ఆయన ఎన్నికల ప్రక్రియను అందరు సభ్యులకు తెలియజేశారు. అధ్యక్షుడు సి. శ్రీనాథ్, ఉపాధ్యక్షుడు నూర్ మహమ్మద్ ఖాన్, కార్యదర్శి యుగంధర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎన్. సర్దార్, కోశాధికారి జె. మురళీ కృష్ణ, కౌన్సిలర్ హెచ్. అన్సార్ ఖాన్‌కొత్తగా నియమితులైన కమిటీకి మోంచో ఫెర్రర్ తన అభినందనలు తెలిపారు మరియు అనంతపురం స్పోర్ట్స్ విలేజ్‌లో అద్భుతమైన మౌలిక సదుపాయాల ద్వారా క్రికెట్ కార్యకలాపాలకు ఆర్‌డిటి పూర్తి మద్దతును అందిస్తుందని వ్యక్తం చేశారు. కొత్త కమిటీలో సీనియర్ క్రికెటర్లు మరియు అనుభవజ్ఞులైన నిర్వాహకులు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. అసోసియేషన్ సజావుగా సాగేలా చూడటంలో కొత్త కమిటీ విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు.కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు సి. శ్రీనాథ్, సీనియర్ క్రికెటర్ల నుండి వచ్చిన అన్ని సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని మరియు అనంతపురంలో రాబోయే ఆటగాళ్ల అభివృద్ధికి అత్యంత ప్రయోజనకరంగా భావించే వాటిని అమలు చేస్తామని పేర్కొన్నారు.

## ఇగ్నో నూతన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



మాట్లాడుతున్న ప్రాంతీయ కేంద్రం సిబ్బంది

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త**

స్థానిక ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో గల ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం అధ్యయన కేంద్రంలో శనివారం నూతన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఫేస్ టు ఫేస్/విర్చువల్ మోడ్‌లో నిర్వహించారు. ప్రాంతీయ కేంద్రం రీజనల్ డైరెక్టర్ డా.కె.సుమలత, డిప్యూటీ డైరెక్టర్ డా.బి.ప్రసాద్‌బాబు, అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ యం.మురళీమోహన్‌రెడ్డి, అధ్యయన కేంద్రం అసిస్టెంట్ కోఆర్డినేటర్ దేవకీమణి, అకాడమిక్ కౌన్సిలర్స్, అధ్యయన కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. నూతన విద్యార్థులను ఉద్దేశించి రీజనల్ డైరెక్టర్ డా.కె.సుమలత, డిప్యూటీ డైరెక్టర్ డా.బి.ప్రసాద్‌బాబు మాట్లాడుతూ.. దూర విద్యా విధానములో ఇగ్నో దేశంలోనే ప్రథమస్థానంలో ఉందని, ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాలతోపాటు మన దేశంలో 3వేల అధ్యాయన కేంద్రాలు ఉన్నాయని, ఈ కేంద్రాల ద్వారా 7.5 లక్షల మంది ప్రతి సంవత్సరం విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు, సందేహాలకు రీజనల్ డైరెక్టర్ డా.కె.సుమలత, డా.బి.ప్రసాద్‌బాబు, యం.మురళీమోహన్‌రెడ్డి, కె.దేవకీమణి సమాధానాలిచ్చారు.

## ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో రక్తదాన అవగాహన

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త**

ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కాలేజ్, అనంతపురం ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఆరో రోజు కార్యక్రమాలు దత్తత గ్రామమైన ఇటికలపల్లిలో విజయవంతంగా నిర్వహించారు. అనంతపురం రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదాన అవగాహన, రక్త వర్గీకరణ గుర్తింపు శిబిరంగా ఏర్పాటు చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు గ్రామ ప్రజలు, విద్యార్థులు, వాలంటీర్లకు రక్త వర్గీకరణ పరీక్షలు నిర్వహించారు. రక్తదానం చేయాలనే ఆసక్తి ఉన్న వారి వివరాలు నమోదు చేసుకున్నారు. అదనంగా, రక్తదాతల అర్హతను నిర్ధారించేందుకు మౌలిక వైద్య పరీక్షలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.బాబా ఫక్రుద్దీన్, అధ్యాపకులు డాక్టర్ కె.పీ. వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు. గ్రామస్తులు ఈ శిబిరం గ్రామ అభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉందని అభిప్రాయపడ్డారు. సేవ-ఆరోగ్యం-పరిశుభ్రత- పచ్చదనం అనే లక్ష్యాలతో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఆరో రోజు విజయవంతంగా నిర్వహించినట్లు ప్రోగ్రాం ఆఫీసర్ తెలియజేశారు.




ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో రక్త గ్రూపు నిర్ధారణ చేస్తున్న దృశ్యం

## మొక్కుబడిగా సాగిన మండల సర్వసభ్య సమావేశం

- 12 గంటలకు ప్రారంభం, సంక్షేమ పథకాలను వివరించిన అధికారులు - సగంమందికిపైగా ఎంపిటిసిల గైర్హాజరు, హాజరుకాని పలు శాఖల అధికారులు




సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటిసి, హాజరైన మండల అధికారులు హాజరైన మండల అధికారులు సర్పంచ్లు,ఎంపీటీసీలు.

**అనంతపురము రూరల్ నవంబర్ 29 ప్రభాతవార్త**

ప్రజా సమస్యలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చించడానికి, పరిష్కారానికి ఎంతో మంచి వేదికైన అనంతపురము రూరల్ మండల సర్వసభ్య సమావేశం శనివారం మొక్కుబడిగా సాగింది. ఉదయం 10:30 గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం ఎంపిటిసి సభ్యులు సకాలంలో హాజరు కాకపోవడంతో 12 గంటలకు ఎంపిపి గుజ్జల వరలక్ష్మి అధ్యక్షతన సమావేశం ఎంపీడీఓ దివాకర్ నిర్వహించారు.ఈ సమావేశంలో జెడ్పిటిసి చంద్రకుమార్ హాజరయ్యారు. తొలుత మండల విద్య, వైద్యం, ఉద్యాన, ఐసిడిఎస్, వెలుగు, వ్యవసాయం, ఉపాధి హామీ, హౌసింగ్ శాఖల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ప్రగతిని ఆయా శాఖల అధికారులు వివరించారు. అయితే ఎంపిటిసి సభ్యులు ఎవరూ కూడా అధికారులు చెబుతున్న పథకాలకు సంబంధించి గ్రామాల్లో తలెత్తుతున్న సమస్యలపై ప్రశ్నించలేదు. కేవలం ఒకరిద్దరు సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు మాత్రమే పలు సమస్యలపై ప్రశ్నించారు. మన్నిలా సర్పంచ్ త్రీలోక్ నాథ్ నాయుడు మాట్లాడుతూ మా గ్రామంలో చెరువు భూమికి డి.పట్టాను గతంలో రెవిన్యు అధికారులు ఇచ్చారని రద్దు చేయమని స్పందనలో అనేక మార్లు ఇచ్చిన పట్టించుకోవడం లేదని విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని అనేక మార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా,సమస్యలను విన్నవించిన పరిష్కరించేవారు లేరని,గత ఐదేళ్లుగా నేను సర్పంచ్‌గా సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారించక పోతే సామన్య ప్రజలకు ఏం చేస్తారని ప్రశ్నించారు. మండల సర్వసభ్య సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఎంతో గొప్పగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తారూ.క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడంలోనూ అచరణ అమలు చేయడంలోనూ వైఫల్యం, నిర్లక్ష్యం కన్పిస్తోంది. రెవిన్యూ ,విద్యుత్ శాఖల అధికారులు మండల సర్వసభ్య సమావేశానికి ఆహ్వానించిన ఒక్కరు రాకపోవడంపై ఎంపిడివో పి.దివాకర్ ఆయా శాఖల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సమావేశంలో మండల డిప్యూటి ఎంపీడీవో వెంకటనాయుడు, వివిద శాఖల మండల అధికారులు,పంచాయతీ కార్యదర్శులు యు. హిదయాతుల్లా, మహమ్మద్ రఫీ, బాబా ఫక్రుద్దీన్, సర్దార్ వలి, మల్లికార్జున, పద్మావతి, పవన్ కుమార్,ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## పెన్నహోబిళం, సుబ్బరాయ సాగర్ గేట్లు తక్షణమే మరమ్మత్తు చెయ్యండి

- కలెక్టర్ కు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మళ్లికార్జున వినతి

**అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 29 ప్రభాతవార్త**



కలెక్టర్ కు వినతి పత్రం ఇస్తున్న మల్లికార్జున

అనంతపురం జిల్లాలో పెన్నహోబిళం కుడికాలువ గేట్లు, సుబ్బరాయ సాగర్ ప్రాజెక్టు గేట్లను వెంటనే మరమ్మత్తు చేసి క్రింది గ్రామాలకు సాగునీరు, తాగునీరు అందించాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి చిరుతల మల్లికార్జున జిల్లా కలెక్టరు ఆనంద్‌కు శనివారం వినతి పత్రం సమర్పించారు. రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మల్లికార్జున మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు తక్కువగా పడటం వల్ల జిల్లాలో అనేక చెరువులు ఎండి పోయాయని, కానీ ఎగువ రాష్ట్రాల్లో కురిసిన వర్షాల కారణంగా హెచ్ఎల్‌సి, హంద్రీ నీవా ద్వారా నీరు జిల్లాలోకి వస్తున్నప్పటికీ ప్రాజెక్ట్ గేట్ల నిర్వాహణలో నిర్లక్ష్యం కారణంగా నీరు క్రిందికి చేరకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రస్తుతం పీఏబీఆర్ఎం పీఆర్, సుబ్బరాయ సాగర్ గేట్లు తుప్పు పట్టడంతో నీటి విడుదలకు అడ్డంకిగా మారాయని, ఈ పరిస్థితి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. గేట్ల మరమ్మత్తు కోసం సరైన నిధులు మంజూరు చేయకపోవడంతో పీఏబీఆర్ కుడికాలువ కింద ఉన్న 49 చెరువులకు, అలాగే సుబ్బరాయ సాగర్ కింద ఉన్న గ్రామాలకు తాగునీరు సరఫరా నిలిచిపోయిం దన్నారు. వెంటనే నిపుణులతో గేట్లను పరిశీలించి మరమ్మత్తు పనులు చేపట్టి కిందకు నీరు విడుదల చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారాయణస్వామి, బండి రామకృష్ణ, సీపీఐ నగర సహాయ కార్యదర్శులు రమణయ్య, కృష్ణుడు, రాప్తాడు మండల కార్యదర్శి నరేష్, దుర్గాప్రసాద్, ఎల్లుట్ల నారాయణస్వామి, రాము, వెంకటరాముడు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినం ర్యాలీని విజయవంతం చేయండి

**అనంతపురం వైద్యం నవంబర్ 29 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న డిఎం అండ్ హెచ్ ఓ డా.ఈ.బి.దేవి

డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా గత సంవత్సరం నిర్వహించిన అవగాహనా కార్యక్రమాల గురించి వివరించారు. జిల్లాలో హెచ్ఐవి వ్యాధి తగ్గుముఖం పడుతోందని భవిష్యత్తులో హెచ్ఐవి రహిత జిల్లాగా అనంతపురం జిల్లాను నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందుకొరకు జిల్లాలో ఉన్న హెచ్ఐవి ఎయిడ్స్ కార్యక్రమ సిబ్బందితోపాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఉద్యోగులు అనేక రకాల ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా లెప్రసీ ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ జయలక్ష్మి గారు మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 1 నాడు అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కాలేజ్ వద్ద నుండి అవగాహన ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవగాహన ర్యాలీ క్లాక్ టవర్ సుభాష్ రోడ్ మీదుగా సాగి సప్తగిరి సర్కిల్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయటంతో ముగుస్తుందని తెలిపారు. అనంతరం హెచ్ఐవి నియంత్రణలో సమర్థవంతంగా పనిచేసిన ఉద్యోగులకు, సహకరించిన ఇతర అధికారులు, వ్యక్తులకు ప్రశంసా పత్రాలు ప్రధానం చేయటం జరుగుతుందని, సాయంత్రం 6 గంటలకు క్యాండిల్ లైట్ విజిల్ కార్యక్రమం నిర్వహించి అనంతరం హెచ్ఐవి తో జీవిస్తున్న వారితో జిల్లా అధికారులు సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగానికి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ విభాగంగా ఎంపికయిందని, వైరల్ లోడ్ లాబొరేటరీ, స్టేట్ రిఫరెన్స్ లాబొరేటరీ లింక్ వర్కర్ స్కీం కూడా రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికయ్యాయని తెలిపారు. వీరికి డిసెంబరు 1 వ తారీఖున విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ఈ అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ విభాగం ప్రోగ్రాం మేనేజర్ వెంకటరతనం, రమణ, డెమో నాగరాజు, ఎచ్ ఈ ఈ ఓ త్యగరాజు , డిప్యూటీ ఎచ్ ఈ ఓ గంగాధర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీ అవార్డు గ్రహీత రిక్కీ కేజ్ ఆర్డీటి కార్యక్రమాల సందర్శన

**అనంతపురం క్లాక్ టవర్, నవంబర్ 29,ప్రభాతవార్త**



ఆర్డీటి డైరెక్టర్ మంచో పెర్రర్ తో గ్రామీ అవార్డు గ్రహిత రిక్కీ కేజ్

మూడుసార్లు గ్రామీ అవార్డు గ్రహీత, పద్మశ్రీ అవార్డు గ్రహీత రిక్కీ కేజ్ ఆర్డీటి స్పోర్ట్స్ సెంటర్, హై స్కూల్ ఫర్ ఇన్క్లూజివ్ ఎడ్యుకేషన్‌ను సందర్శించారు. ప్రఖ్యాత భారతీయ సంగీత స్వరకర్త, పర్యావరణవేత్త, మూడుసార్లు గ్రామీ అవార్డు గ్రహీత,పద్మశ్రీ అవార్డు గ్రహీత (2025) రికీ కేజ్ ఈరోజు ఆర్డీటి హై స్కూల్ ఫర్ ఇన్క్లూజివ్ ఎడ్యుకేషన్, అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ లను సందర్శించారు. కేజ్‌ను ఆర్డీటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మోంచో ఫెర్రర్, మహిళా సాధికారత డైరెక్టర్ విషా ఫెర్రర్, ఆర్డీటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ పుల్లూరు స్వాగతించారు, ఆర్డీటి యొక్క కార్యక్రమాలు దాని కార్యాచరణ రంగాలలో సంస్థ యొక్క పని గురించి, ముఖ్యంగా వైకల్యాలున్న పిల్లలు, యువతకు విశ్వాసం, సమానత్వం అవకాశాలను బలోపేతం చేయడంలో క్రీడ , సమ్మిళిత విద్య పాత్ర గురించి చర్చించారు. ఆర్డీటి హై స్కూల్ ఫర్ ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్‌ను సందర్శించిన సందర్భంగా, కేజ్ వైకల్యం ఉన్న పిల్లలతో సంభాషించారు, అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలో, ఆయన యువ అథ్లెట్లతో సమావేశమయ్యారు. నిర్మాణాత్మక, సమగ్ర క్రీడా కార్యక్రమాలు పిల్లలు విలువలు, స్థితిస్థాపకత నాయకత్వాన్ని పెంపొందించడానికి ఎలా సహాయపడుతున్నాయో ప్రత్యక్షంగా చూశారు. తన సందర్శనను గుర్తుచేసుకుంటూ, కేజ్ మాట్లాడుతూ అనంతపురంలోని గ్రామీణాభివృద్ధి ట్రస్ట్‌ను సందర్శించడం ఒక అదృష్టం. అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలోని సౌకర్యాలను చూసి నేను నిజంగా ఆకట్టుకున్నాను, అక్కడ జరుగుతున్న జాతీయ స్థాయి టోర్నమెంట్‌ను చూసే అవకాశం కూడా నాకు లభించింది. స్టెమ్‌లెర్నింగ్, భాషా అభివృద్ధి లేదా వ్యక్తిగతీకరించిన సంరక్షణ ద్వారా వైకల్యం ఉన్న పిల్లలకు అందించే మద్దతు అసాధారణమైనది. క్రీడ , సమగ్ర విద్య ద్వారా ఇక్కడ జరుగుతున్న పనికి నిజంగా బలమైన మద్దతు అవసరం." ఈ సందర్శన గురించి ఆర్డీటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మోంచో ఫెర్రర్ మాట్లాడుతూ, "ఈరోజు మా క్యాంపస్‌లలో రికీ కేజ్‌కు ఆతిథ్యం ఇవ్వడం అన్ని రంగాలలో, ముఖ్యంగా సమ్మిళిత విద్య, క్రీడలలో ఆర్డీటి యొక్క పనిని అతనికి వివరించడం చాలా ఆనందంగా ఉంది. మా కార్యక్రమాలపై ఆయనకున్న ఆసక్తి మేము చేసే పనికి గొప్ప ప్రోత్సాహాన్ని ఇస్తుంది" అని అన్నారు.

## పట్టణంలో ముస్లిం సమాజ ఐక్యతకు చారిత్రక అడుగు

- యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ - అనంతపురం శాశ్వత వేదిక ఏర్పాటు - కన్వీనర్‌గా జాఫర్ ఏకగ్రీవ ఎన్నిక

**అనంతపురం, నవంబరు 29 ప్రభాతవార్త బ్యూరో**



మాట్లాడుతున్న యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ జాఫర్

అనంతపురం పట్టణంలోని ముస్లిం సమాజం ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ సమస్యలను పిడికిలి బిగించి ఎదుర్కొనేందుకు, అన్ని రాజకీయ పార్టీల మైనార్టీ నాయకులు, ధార్మిక పండితులు, విద్యావంతులు, ఆలోచనాపరులు, ఉద్యోగులు, పెన్షనర్లు, సామాజిక కార్యకర్తలు కలసి ఒకే వేదికపై ఏకమై శాశ్వత సంయుక్త చర్యల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. శనివారం సాయంత్రం అనంతపురం నగరంలోని డిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన విస్తృత సమావేశంలో అన్ని వర్గాల ప్రముఖులు పాల్గొని, యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ – అనంతపురం" పేరుతో శాశ్వత వేదికను ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. విద్యారంగంలో ముస్లిం విద్యార్థులు డ్రాపౌట్ రేటు అత్యధికంగా ఉండటం, ప్రీ పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్, ఉర్దూ భాష అభివృద్ధి, ఉపాధి, స్వయం ఉపాధి రుణాలలో మైనారిటీలకు న్యాయమైన వాటా లేకపోవడం, ప్రభుత్వ ఉద్యోగాలలో ముస్లిం ప్రాతినిధ్యం అతి స్వల్పం, గృహ నిర్మాణ పథకాలు, జల్ జీవన్ మిషన్, ఇతర సంక్షేమ పథకాలలో 15 మైనారిటీ కోటా సరిగా అమలు కాకపోవడం మైనారిటీ ఆరాధనా స్థలాలు, స్మశానవాటికలు, వక్ఫ్ ఆస్తుల రక్షణలో జాప్యం, రాజకీయంగా ముస్లిం సమాజం విస్మరింపబడుతున్న ధోరణి, కుటుంబ సమస్యల పరిష్కారం, న్యాయ సహకారం, విద్య వైద్యం సేవల వంటి సామాజిక సమస్యలు, ఈ సంస్థ సమస్యలను ఒక్కోటిగా పరిష్కరించుకోవడానికి రాజకీయ, మత, సామాజిక గొడవలకు అతీతంగా అందరూ కలసి పనిచేయాలని సమావేశం ఏకగ్రీవ తీర్మానం చేసింది. కమిటీ కన్వీనర్‌గా ప్రజా సమస్యలపై దీర్ఘకాల అనుభవం, అవిశ్రాంత కృషి ఉన్న కమ్యూనిస్టు నాయకులు కామ్రేడ్ జాఫర్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో వైఎస్సార్‌సిపీ, టీడీపీ, కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ(ఎం), ఎంఐఎం మైనారిటీ నాయకులు జమాత్‌ఇస్లామీ, జమీయత్ ఉలమాఇహింద్, తబ్లీగ్ జమాత్, ఇతర ధార్మిక సంస్థల పెద్దలు ముస్లిం విద్యావేత్తలు, న్యాయవాదులు, వ్యాపారవేత్తలు, యువ నాయకులు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కమ్రేడ్ జాఫర్ మాట్లాడుతూ, ఇది ఒక వ్యక్తి లేదా ఒక పార్టీ కమిటీ కాదు, మొత్తం ముస్లిం సమాజం యొక్క సంయుక్త వేదిక. రాజకీయ పార్టీలు మారినా, ప్రభుత్వాలు మారినా ఈ కమిటీ శాశ్వతంగా పనిచేస్తుంది. మా లక్ష్యం సమస్యలు పరిష్కారం, కాదు గొడవలు పెంచడం కాదు" అని స్పష్టం చేశారు. తదుపరి సమావేశం డిసెంబరు మొదటి వారంలో జరుగుతుందని, అనంతపురం జిల్లా ముస్లిం సమాజం మొత్తం ఈ వేదికను బలోపేతం చేయాలని కమిటీ పిలుపుచ్చింది.

## గంగలకుంటలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త**

సేవతోనే విద్యార్థులకు సార్ధకత అని రాప్తాడు సిఐ శ్రీహర్ష పేర్కొన్నారు. శనివారం గంగలకుంటలో రక్త గ్రూపుల నిర్ధారణ, పాఠశాల వద్ద క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్2 ఆధ్వర్యంలో దత్తత గ్రామంలో ప్రత్యేక శిబిరానికి ముఖ్య అతిథిగా రాప్తాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (డి) టి.వి. శ్రీహర్ష హాజరయ్యారు. సిఐ శ్రీహర్ష వాలంటీర్లను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. రక్త గ్రూపుల నిర్ధారణ, క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.భార్గవి పాల్గొన్నారు. వారి పర్యవేక్షణలో మొత్తం 50 మంది వాలంటీర్లు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ని కలిసిన ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్ప



జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్ప

**అనంతపురం రూరల్, నవంబర్ 29 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ను ఆయన ఛాంబర్ లోశనివారంమర్యాదపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేను పార్టీకి చేసిన సేవలను గుర్తించి నాకు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులుగా నియమించడంతో నేను రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, నుమర్యాదపూర్వకంగా ఆయన ఛాంబర్ లో కలవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజనేయులు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సిండికేట్ నగర్ లో ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవ వేడుకలు

**అనంతపురం రూరల్, నవంబర్ 29 ప్రభాతవార్త**



సిండికేట్ నగర్ లో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ సిండికేట్ నగర్ లో అయ్యప్పస్వామి గ్రామోత్సవ వేడుకలు అయ్యప్పస్వామి మాల, వివిధ స్వాముల మాల ధరించిన స్వాములు శని వారం భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురు స్వాములు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో డిసెంబర్ మొదటి వారంలో కాని లేకపోతే నవంబర్ చివరి వారంలో కాని అయ్యప్పస్వామి గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందని అయ్యప్ప స్వామి విగ్రహలను రథంలో ఉంచి గ్రామంమొత్తంఅయ్యప్పస్వామి మాల, వివిధ రకాల స్వాముల మాలలు దరించిన స్వాములతో కలసి భజనాలు చేస్తు గ్రామంలో తిరిగి అయ్యప్పస్వామి గ్రామోత్సవంను ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ గ్రామోత్సవంలో చిన్నారి పిల్లలు స్వామి రథం ముందు దీపాలు పట్టుకుని ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ఊరేగింపు అనంతరం అంజ నేయస్వామి దేవాలయం సమీపంలో గ్రామ ప్రజలకు గ్రామ సర్పంచ్ ఆంజనేయులు యాదవ్ అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడంతో స్వాములు ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, వివిధ మాల ధరించిన స్వాములు, చిన్నపిల్లలు, గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు

## ఘనంగా జే.ఎల్. మురళీధర్ జన్మదిన వేడుకలు



అభిమానుల మధ్య కేక్ కట్ చేస్తున్న అర్బన్ బ్యాంక్ చైర్మన్ జె ఎల్ మురళీధర్

**అనంతపురం వైద్యం నవంబర్ 29 ప్రభాతవార్త**

అర్బన్ బ్యాంక్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జేఎల్ మురళీధర్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్ నందు పాలకవర్గ సభ్యులు మరియు బ్యాంకు సిబ్బంది ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు డైరెక్టర్ మాగిశెట్టి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్వామి దయానంద గురుకులంలో విద్యా సామాగ్రి పంపిణీ ప్రభుత్వ ఆసుపత్రి నందు పలు వృద్ధాశ్రమాలు అనాధాశ్రమాల నందు అన్న వితరణ కార్యక్రమం చేయడం జరిగింది సాయంకాలం జే.ఎల్. మురళి నివాసం వద్ద భారీగా ఏర్పాటు చేసిన డీజే లైటింగ్స్ మధ్య చిన్నారుల నృత్యాలు అలరించాయి మిత్రులు, శ్రేయోభిలాషులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వందలాదిగా సంబరాల్లో పాల్గొని వాళ్ళ ప్రేమను అభిమానాన్ని చాటుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొద్దాం




సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**బుక్కరాయసముద్రం నవంబర్ 29 ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకరావడానికి ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషిచేయాలని కాంగ్రెస్ నేతలు కర్నాటక రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు ఏఐసిసి అబ్జర్వర్ పి.టి పరమేశ్వర్‌నాయక్, రాష్ట్ర ప్రధానా కార్యదర్శిలు ఏపిసిసి అబ్జర్వర్లు షేక్ అల్లాబకాష్,పఠాన్ మహమ్మద్‌అలీఖాన్ పిలుపునిచ్చారు. శనివారం శింగనమల నియోజకవర్గం లోని బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వాల్మీకి కళ్యాణమండపంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ పెద్దల,మల్లికార్జునఖడ్కే,లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ,పార్టీ సీనియర్ నాయకురాలు సోనియాగాంధీ ఆదేశాల మేరకు కాంగ్రెస్‌పార్టీ నిర్మాణం కొరకు సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ సంఘటన్ శ్రీసన్ అభియాన్ అంటే కాంగ్రెస్‌పార్టీ నిర్మాణకార్యక్రమం బలోపేతంతో పూర్వవైభవం తీసుకరావడానికి ఏపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ షర్మిలారెడ్డి పార్టీ బలోపేతానకి కృషిచేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమంచేపట్టారు ఇందులో భాగంగా అనంతపురం జిల్లా లోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి జిల్లా కాంగ్రెస్ కమిటిని బలోపేతంచేద్దాం,పార్టీ పై నాయకులు,కార్యకర్తలు, ప్రజలు ఏమి చర్చించుకుంటూన్నారు.వారి సలహాలు సూచనలు తీసుకొని, కాంగ్రెస్ పార్టీ లో జిల్లా అధ్యక్షుని పదవికి ఎవరైనా ఆసక్తి ఉన్నవారు దరఖాస్తూ చేసుకోవచ్చు లేని పక్షంలో ప్రస్తుతం పదవిలో కొనసాగేవారే పదవిలో ఉండానికి అబ్జర్వర్‌కు అభిప్రాయాలు తెలియజేయ వచ్చును,ఈ కార్యక్రమంలో వారితోపాటు అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షులు వై.మధు సూదన్‌రెడ్డి, స్టేట్ జనరల్ సెక్రెటరీ ఎపి కాంగ్రెస్ కమిటీ సభ్యులు శింగనమల నియోజక వర్గం ఇన్‌చార్జి సాకే శంకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎం ఇమామ్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**డాక్యుమెంట్స్ పోయినవి**

తలారి జయశ్రీ భర్త తలారి ధనుంజయ అను నేను అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం వాసిని, నేను విక్రయించిన(7213/2020) ఇంటియొక్క లింకు డాక్యుమెంట్లు 1.306-2016, 2.7211-2020 యస్.ఆర్.ఓ. అనంతపురం@ 1220 ఎవి బుక్కరాయసముద్రం ఏమ్మార్వో కార్యాలయం వద్ద 26-11-2025 మధ్యాహ్నం 2 గంటల సమయంలో పోగొట్టుకున్నాను. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందించవలయునని కోరుతున్నాను. లేని పక్షంలో అన్యక్రాంతుల పాల్పడితే న్యాయముగా ముందుకు వెళ్తాను. తదుపరి పోలీస్ స్టేషన్‌లోకూడా ఫిర్యాదు చేసినాను.

ఇట్లు తలారి జయశ్రీ ఫోన్ : 9966088931.

# ప్రజల అభివృద్ధి సంక్షేమమే మాకు ముఖ్యం

## - గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం.


అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం.

**పామిడి, నవంబర్ 29 ప్రభాతవార్త**

అభివృద్ధి సంక్షేమమే మాకు ముఖ్యం అని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయ అవరణలో శనివారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను నిర్వహించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని చెప్పామంటే చేసి చూపిస్తామని అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూతనందించే క్రమంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తుండటమే అందకు నిదర్శనం అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తూనే నియోజక వర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతామని ప్రత్యేకించి పామిడిని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. పెన్షన్స్ మంజూరు చేయించాలని, సిసి రోడ్లు, డ్రైనేజీ కాలవల నిర్మాణం చేపట్టాలని, పొలాలకు విద్యుత్ కనెక్షన్స్ ఇవ్వాలని 110 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలియజేశారు. ఈకార్యక్రమంలో టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, తహశీల్దార్ షర్మిల, ఎంపిడిఓ తేజోష్ణ, డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమనాయుడు, ఏపి ఎస్పీడిసిఎల్ ఏఈ మధుసూదన్, ఎంఈఓ జయానాయక్, ఏపిఓ ఆదినారాయణమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ తిరుపాల్ నాయక్, దేవాలయాల కార్యనిర్వాహణాధికారి కృష్ణయ్య, పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మెన్ కొట్టం మాలిక్, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌ఫీర, క్లష్టర్ ఇన్‌చార్జ్ జింకల సంజీవకుమార్, పట్టణ రూరల్ కన్వీనర్లు బొమ్మా మోహన్, సురేష్‌రెడ్డి, మాజీ కన్వీనర్లు ముసలిరెడ్డి, కరూరు శివశంకర్, నాయకులు రాజేష్‌నాయక్, ఓబుళాపురం వెంకటేష్, మహమ్మద్‌రఫీ, గాధిలింగగౌడ్, కూటమి పార్టీల శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ బారి నుండి యువతను కాపాడుకుందాం

## - జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ఎస్‌పి


హాజరైన సంబంధిత శాఖల అధికారులు

**పుట్టపర్తి నవంబరు 29, ప్రభాతవార్త :**

డ్రగ్స్ రహిత జిల్లా కొరకు పాటుపడి యువతను డ్రగ్స్ బారినుండి కాపాడుకునేలా అందరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పి ఎస్.సతీష్ కుమార్‌లు సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈగిల్ అండ్ ఎన్కార్డ్ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు.సమావేశంలో జిల్లాలో గంజాయి, మత్తుపదార్థాల నివారణకు తీసుకోవాల్సిన పటిష్టమైన చర్యలపై సమగ్రంగా చర్చించారు. జిల్లాల్లో చేపట్టిన చర్యలను పిపిటిద్వారా ఎస్పీసమావేశంలో వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాలను నియంత్రించడానికి అనేక కార్యక్రమాల ద్వారా ప్రజలలో అవగాహన కలిగిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కొరకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఏ వ్యక్తి అయినా చెడు అలవాట్లు, మాదకద్రవ్యాలకు బానిసైతే తన ఎదుగుదలకు తానే అడ్డుకట్టు వేసుకోవడంతో పాటు ఆర్థికంగా, మానసికంగా, కుటుంబ బంధాలకు దూరమయ్యే అవకాశం ఉంటుందన్నారు. అటువంటి పరిస్థితి తలెత్తకుండా ఉండేందుకు విద్యార్థి దశనుండే అవగాహన కల్పించడానికి ప్రతి పాఠశాలలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. భారతదేశ అభివృద్ధిలో యువత పెద్దఎత్తున భాగస్వామ్యం కావాలన్నారు. ముఖ్యంగా చిన్న చిన్న పిల్లలు టైర్ పంక్చర్‌పేస్ట్, కాఫ్‌సిరప్‌ద్వారా మత్తుకు చేరువవుతున్నారన్నారు. అదే విధంగా యువత ఫోన్స్, ట్యాబ్స్ కు అలవాటు పడి చెడు అలవాట్లుకు బానిసవుతున్నారన్నారు. పెద్దలు చెప్పిన మాటలు విని సమాజానికి ఉపయోపడే పనులు చేసేలా చూడాలన్నారు. అంతేకాకుండా పాఠశాలలు, కళాశాలలో ఉపాధ్యాయులు డ్రగ్స్ వ్యతిరేకంగా సూచనలు, వీడియోలు ప్రదర్శించాలన్నారు. అదే విధంగా నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ మాట్లాడుతూ, 2025 లో 12 కేసులలో 32 కేజీల గంజాయి,7 వాహనాలు సీజ్ చేసి 52 మందిని అరెస్ట్ చేశామన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటుపడిన యువత వివిధ రకాల నేరాలకు పాల్పడే అవకాశం ఉంటుందన్నారు. గతంలో కూడా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదాన్ని కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా జిల్లాలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీరి సహకారంతో 39 కేజీల గంజాయి సీజ్ చేయడంతో పాటు 53 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. డ్రగ్స్ ఎవరైనా తీసుకుంటున్నారని తెలిస్తే 1972 టోల్ ఫ్రీ నెంబరు ఫోన్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వ్యసనపరులకు ప్రభుత్వ ఆసుపత్రిలో రీహాబిలిటేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన చట్టాలు చాలా కఠినతరంగా ఉంటాయని, డ్రగ్స్ బారిన పడకుండా చైతన్యం కలిగి ఉండాలని ఎస్పీ పేర్కొన్నారు.ఈ సమావేశంలో పోలీసు అధికారులు ఇందిరా, లక్ష్మీకాంత రెడ్డి, డీఈవో కిష్టప్ప, డిఐ ఓ సయ్యదుల్లా, డిఆర్డిఏ పిడి నర్సయ్య, వైద్యశాఖ వీర కుమార్ రెడ్డి, డిపిఓ సమత, జిఎస్‌డబ్ల్యూఎస్ అధికారి సుధాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాలు వేగవంతం చేయండి

## - మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, నవంబరు 29 ప్రభాతవార్త**

రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలను పీపీపీ విధానం ద్వారా ప్రైవేటుకు అప్పగించి పేద, మధ్యతరగతి వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను, పేదలకు వైద్యాన్ని దూరం చేయడానికి రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రను ప్రజలకు వివరించి వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమాలను వేగవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి సూచించారు. జిల్లాకేంద్రం అనంతపురంలోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన ఉరవకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాలకుచెందిన పార్టీ ముఖ్యనాయకులతోసమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి కేంద్రాన్ని ఒప్పించి జిల్లాకు ఒక మెడికల్ కళాశాల అనుబంధంగా ఆసుపత్రి ఉండాలన్న ఉద్దేశంతో 17 మెడికల్ కాలేజీలను తీసుకొచ్చారన్నారు. వాటిని ప్రైవేటుపరంకాకుండాకాపాడుకోవాల్సిన బాధ్యత మనపై నే ఉందన్నారు. ఇచ్చినలక్ష్యానికి అనుగుణంగా సంతకాల సేకరణను పూర్తిచేసి పార్టీకేంద్రకార్యాలయానికి సంతకాల ప్రతులను పంపించాల్సి ఉందని ఉందన్నారు. సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఒకరినొకరు సమన్వయం చేసుకొంటూ పూర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కూడేరు ఎంపీపీ నారాయణరెడ్డి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సి.పి.వీరన్న, ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్‌కుమార్, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, పార్టీ కన్వీనర్లు రమేష్, మచ్చన్న, సోమశేఖర్‌రెడ్డి, ఈడిగ ప్రసాద్, విడపనకల్లు మండల సీనియర్ నాయకులు కరణం భీమరెడ్డి, కూడేరు మండల నాయకులు బైరెడ్డి రామచంద్రారెడ్డి, కొడికి గోవిందు, డిష్ సురేష్, వీరేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జెరూసలేము యాత్రకు సబ్సిడీ పెంచండి

## టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు

**అనంతపురం నవంబర్ 29 ప్రభాతవార్త**

క్రైస్తవుల పుణ్యక్షేత్రమైన జెరూసలేం యాత్రకు వెళ్ళుటకు సబ్సిడీ పెంచాలని శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలో నారా చంద్రబాబునాయుడుని కలసి ఈటె స్వామిదాస్ వినతిపత్రం ఇచ్చారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందిచారని ఈటె స్వామిదాసు తెలిపారు. సంక్షేమ పథకాలను క్రైస్తవ ల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.


ముఖ్యమంత్రి నారాచంద్రబాబును వినతిపత్రం అందజేస్తున్న ఈటె స్వామిదాస్

# ఆపదలో ఆపద్బాంధవుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు


లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు

**రాయదుర్గం రూరల్ నవంబర్ 29 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడుగా పేదలకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. రాయదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాయదుర్గం నియోజకవర్గం కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉన్నందున ఎక్కువ మంది బళ్లారి, బెంగళూరు నగరాల్లో ఆసుపత్రులకు వెళ్లి ఆపరేషన్లు చేయించుకొంటున్నారన్నారు. వైద్యం కోసం అధికంగా అప్పులు చేసి చాలా కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాయన్నారు. అలాంటి కుటుంబాలపై ఆర్థిక భారాన్ని తగ్గించడానికి ఆపదలో ఉన్న ఆయా కుటుంబాలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప హృదయంతో, మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఉదారంగా ఆర్థిక సహకారం అందచేస్తున్నారని తెలియజేశారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఈ యేడాదిన్నర కాలంలో 1.45కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ కింద అందచేయటం జరిగిందన్నారు. ఈ రోజు 33 మందికి రూ.19.70 లక్షలు రూపాయలు చెక్కుల రూపంలో సాయం అందచేస్తున్నట్లు వివరించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న చాలా కుటుంబాలను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకోవటం తనకు చాలా సంతృప్తి నిస్తోందన్నారు. సాయం పొందిన కుటుంబ సభ్యులు చాలా సంతృప్తి వ్యక్తపరుస్తున్నారన్నారు. ఇప్పటి వరకు ఎన్నడూ అందనంత భారీ మొత్తంలో సామాన్యులకు చంద్రబాబు ప్రభుత్వంలో అందుతోందని హర్షం వ్యక్తపరుస్తున్నారన్నారు. మునుపెన్నడూ ఇలాంటి సాయం చూడలేదని వారంటుంటే చంద్రబాబు నాయకత్వంలో పని చేస్తున్నందుకు చాలా గర్వంగా ఉందని ఎమ్మెల్యే ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల కన్వీనర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మడకశిర మున్సిపాలిటీ అభివృద్ధిపై ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు దిశానిర్దేశం...

## పారిశుధ్య నిర్వహణపై కౌన్సిల్ సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం

## మడకశిర మున్సిపల్ ఆర్పీలకు ట్యాబులు పంపిణీ...


మున్సిపల్ కౌన్సిలింగ్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

**మడకశిర టౌన్ నవంబర్ 29 ప్రభాతవార్త**

మడకశిర మున్సిపాలిటీ అభివృద్ధిపై అధికారులు, కౌన్సిలర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు సూచించారు. శనివారం నిర్వహించిన మడకశిర మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. మడకశిరలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. మడకశిర మున్సిపాలిటీలోని పలు సమస్యలపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. అదేవిధంగా మడకశిర మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణ విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య నిర్వహణ పనులు నిర్వహించాలని, ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు లేకుండా ఉండేలా పనితీరు కనబర్చాలని కోరారు. కౌన్సిలర్లు కూడా ఎప్పటికప్పుడు తమ తమ వార్డుల్లో అభివృద్ధి, పారిశుధ్యం, ప్రజా సమస్యలపై ఆరా తీయాలని సూచించారు. మడకశిర మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఆర్పీలకు ఎమ్మెల్యే ట్యాబులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం లోనే రైతులకు న్యాయం కాలవ

## - అంగన్వాడీ భవనం నిర్మించండి దేవి రెడ్డిపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యేకి వినతి


అంగన్వాడీ భవనానికి అర్జీ ఇస్తున్న దృశ్యం

**గుమ్మఘట్ట నవంబర్ 29 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వంలోనే రైతులకు న్యాయం జరుగుతుందని ప్రభుత్వ విప్ కాలవ పేర్కొన్నారు అంగన్వాడి భవనాలు మంజూరు చేయాలి అని దేవి రెడ్డిపల్లి గ్రామస్తులు అంగన్వాడీ కార్యకర్తలు ప్రభుత్వ విప్ కాలవ దృష్టికి తీసుకొని వచ్చారు శనివారం మండల పరిధిలోని దేవిరెడ్డి పల్లి గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు నిర్వహిస్తున్న రైతన్న మీకోసం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హాజరయ్యారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఎంతో మేలు చేసినది అని ప్రజల దగ్గర తెలిపారు ఇంటి ఇంటికి వెళ్లి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రైతులు పెట్టుబడి తగ్గించుకొని దిగుబడి మరియు ఆదాయం పెంచుకునే విధంగా సలహా సూచనలు తీసుకొని దానికి అనుగుణంగా అధికారులు ప్రణాళికలు రూపొందించుకొని మరియు రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. మాట చెప్పిన విధంగా అన్నదాత సుఖీభవ కూడా రెండవ విడతా కూడా రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రజాక్ వలి, ఎంపీడీవో జయరాములు, అగ్రికల్చర్ అధికారులు, మండల కన్వీనర్ కాలవ సన్నన్న , టిడిపి నాయకులు హుస్సేన్, మాజీ కన్వీనర్ గిరి మల్లప్ప బేలోడుసంజీవ, మారంపల్లి సర్పంచ్ , కొత్తపల్లి లోకేష్ , సర్పంచ్ నాగరాజు, తదితర గ్రామ రైతులు నాయకులు సచివాలయం సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# గ్రామాలలో సమస్యల గురించి ఆరాతీసిన ఎమ్మెల్యే


గ్రామస్తులతో మాట్లాడుతున్న పరిటాల సునీత

**రామగిరి, నవంబర్ 29 ప్రభాతవార్త**

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత శనివారం ఆమె స్వగ్రామం వెంకటాపురంలో ఉండటంతో రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలకు చెందిన పలువురు గ్రామస్తులు ఆమెను కలిసి సమస్యను విన్నవించారు. ఆమెను కలవడానికి వచ్చిన గ్రామస్తులతో ఆ గ్రామాలలో ఉన్న సమస్యలను, జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ఆరాతీశారు. కొందరు గ్రామాలలో ఉన్న సమస్యలను అర్జీల రూపంలో ఉన్న సమస్యలను అందించారు. పేరూరు మహాత్మాబాలుర గురుకుల పాఠశాలకు చెందిన ఉపాధ్యాయ బృందం మెగా పేరెంట్స్ మీటింగ్‌కు రావాలని ఆమెను ఆహ్వానించారు. అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరిని పిలిచి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు, నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కలిసి సమస్యను గురించి ఎమ్మెల్యేకు విన్నవించారు.

# ఆస్తి పన్నుల సమీక్షకు ప్రత్యేక సెల్

## 5 వేల అక్రమ కొళాయి కనెక్షన్‌లు


కౌన్సిల్ మీట్ దృశ్యం

**హిందూపురం నవంబర్ 29 ప్రభాతవార్త**

వందేమాతరం గీతం ఏర్పడి 150 ఏళ్ల పూర్తి అయిన సందర్భంగా కౌన్సిల్ సమావేశం ప్రారంభంలో సభ్యులు గీతాన్ని లేచి నిల్చుని ఆలపించారు. తదుపరి సమావేశం ప్రారంభమైంది. గతంలో హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని వందలాది ప్రాపర్టీ టాక్స్ లు సక్రమంగా వేయకుండా తక్కువగా వేశారని వాటిని క్రమబద్ధీకరిస్తున్నందున అభ్యంతరాలుంటే ఫిర్యాదులు తీసుకునేందుకు వారం రోజులపాటు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున వెల్లడించారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం అత్యవసర కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశంలో వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, కౌన్సిలర్లు వెంకట నాగేంద్రబాబు, రాఘవేంద్ర, మద్దన జయప్ప తదితరులు మాట్లాడుతూ ఆస్తి పనులు పట్టణంలో ఎన్ని ఉన్నాయి.. ఎన్ని వాటిని పెంచారు అని ప్రశ్నించారు. దాదాపు పదివేల టాక్సు తక్కువగా వేసినట్టు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినందున వాటిని క్రమబద్ధీకరిస్తున్నామని కమిషనర్ వివరించారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నందున ప్రత్యేక సెల్ నిర్వహించి సమస్య పరిష్కరిస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు. కౌన్సిలర్ రాఘవేంద్ర అక్రమ కొళాయి కనెక్షన్ ల గురించి ప్రస్తావించగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో ఐదువేల అక్రమ కొళాయి కనెక్షన్ లు ఉన్నాయన్నారు. 8,500 రూపాయలు చెల్లిస్తే వాటిని రెగ్యులర్ కనెక్షన్లుగా మార్చుతామని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా నీటి పన్నుల బకాయిలు రూ. 7 కోట్లు ఉండగా, నెలకు రూ. 1.4 కోట్లు ఖర్చు అవుతుందని చెప్పారు. అయితే నెలకు సరాసరి 30 లక్షలు మాత్రమే వసూలు అవుతుందని చెప్పారు. అక్రమ కొళాయిలు రెగ్యులర్ చేస్తే రూ. 5 కోట్లు ఆదాయం వస్తుందని చెప్పారు. కాగా చికెన్ దుకాణాల నుంచి వ్యర్థాలను సేకరించేందుకు ఒక వ్యక్తికి అనుమతి ఇవ్వాలని రూపొందించిన ఎజెండాను కౌన్సిల్ తిరస్కరించింది. అదేవిధంగా త్యాగరాజు నగర్ లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించే ఎన్జీవో సంస్థకు రూ. 5 కోట్ల 81 లక్షలు ఇవ్వాలని ప్రతిపాదించగా అసలు అది నిర్వహణలో ఉందా అని కౌన్సిలర్లు అనుమానం వ్యక్తం చేశారు. దీనిని పరిశీలించాకే అనుమతిస్తామని అంశాన్ని తిరస్కరించారు. మరో మూడు నెలల్లో కౌన్సిల్ కాల పరిమితి ముగుస్తున్నందున వార్డుల అభివృద్ధి కోసం పనులు చేస్తామని టెండర్లు వేసిన కాంట్రాక్టర్లపై ఒత్తిడి తెచ్చి రోడ్లు డ్రైనేజీలు నిర్మించాలని సభ్యులు కోరారు. దీనిపై చైర్మన్ స్పందిస్తూ చైర్మన్ అయిన తన వార్డులోనే రెండు లక్షల రూపాయల అభివృద్ధి పనులు కూడా చేయించుకోలేకపోయానని నిస్సహాయత వ్యక్తం చేశారు. పనులు చేయని కాంట్రాక్టర్లను గుర్తించి వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలని కమిషనర్ కు ఆయన సూచించారు.

# బోయ ఆనంద్ పరువు హత్యపై సమగ్ర విచారణ జరిపించాలి

## - బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని - మాజీ ఎంపి తలారి రంగయ్య


బాధిత కుటుంబీకులతో కలిసి విలేకర్లతో మాట్లాడుతున్న మాజీ ఎంపి తలారి రంగయ్య

**అనంతపురం సిటీ, నవంబర్ 29 ప్రభాతవార్త**

తమ అమ్మాయిని ప్రేమించాడన్న అక్కసుతో బోయ ఆనంద్‌ను హత య చేసిన ఘటనపై సమగ్ర విచారణ చేయించాలని మాజీ ఎంపి కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయ కర్త తలారిరంగయ్య డిమాండ్ చేశారు. జిల్లా వైసిపి కార్యాలయంలో బాధితుని కుటుంబీకులతో కలిసి శనివారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలం ఎనకల్లు గ్రామానికి చెందిన బోయ ఆనంద్‌ను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించారని ఆయన ఆరోపించారు. ప్రేమించిన అమ్మాయికి దూరంగా తన బతుకు తాను బతుకుతుంటే పిలిపించి మరీ పరువుహత్య చేశారని ఆరోపించారు. గతంలోనే మృతుని తల్లిదండ్రులు బోయ వెంకటేషులు, బోయ వరలక్ష్మి, అమ్మాయి తల్లిదండ్రులు ఇంటికి వచ్చి దారుణంగా కొట్టారని, అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేసినా గ్రామస్తులు, పోలీసుల సమక్షంలో ఒకరికొకరు దూరంగాఉంటారని నిర్ణయించుకున్నారన్నారు. అయినప్పటికీ ఆనంద్‌ను హత్య చేయడం దుర్మార్గకరమన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీసీలపై అఘాయిత్యాలు అధికమయ్యాయని, ఇకపై వాటిపై పరోక్షంగా పోరాడుతామనిన ఆయన హెచ్చరించారు. ఆనంద్ కుటుంబానికి ఆర్థికంగా ఆదుకోవాలని ఆనంద్ చెల్లెలికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆనంద్ కుటుంబీకులు మాట్లాడుతూ.. తమకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకూడదని నింధితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆనంద్ మృతికి మా కుటుంబానికి సంబంధం లేదు

## ఆడపిల్లల జీవితాన్ని రాజకీయం చేయొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న అమ్మాయి కుటుంబ సభ్యులు

**అనంతపురం వైద్యం నవంబర్ 29 ప్రభాతవార్త**

నిర్వహించిన ఇటీవల కళ్యాణదుర్గంలో ఆత్మహత్య చేసుకున్న ఎనకల్లుకు చెందిన ఆనంద్ అనే యువకుడి మృతికి మా కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని అభినయ తల్లి తండ్రులు జ్యోతి, టి.గోవిందప్పలు తెలిపారు. శనివారం ప్రెస్ క్లబ్లో సమావేశంలో వారు మాట్లాడుతూ బ్రహ్మసముద్రం ఎనకల్లుకు చెందన ఆనంద్ తమ కుమార్తె అభినయను మైనర్గా ఉన్నప్పటి నుంచి ప్రేమ పేరుతో వేధించాడన్నారు. కొద్ది నెలల తరువాత మా అమ్మాయిని మా కులానికి చెందిన అబ్బాయికిచ్చి వివాహం చేశామన్నారు. ఆనంద్ అభినయ భర్త ప్రసాద్ కు ఫోన్ చేసి తామిద్దరం ప్రేమించుకున్నామని, ఎప్పటికైనా తాము ఒకటైతామంటూ ఇష్టారీతిన మాట్లాడటంతో కూతురు, అల్లుడికి కలహాలు ఏర్పడి విడాకులు తీసుకున్నారని తెలిపారు. మూడేళ్ల వరకు తమ కుమార్తె ఇంట్లోనే ఉండటంతో మరొక అబ్బాయితో వివాహం చేయడానికి పెళ్లి కుదుర్చుకుని సందర్భంలో ఆనంద్ మా అమ్మాయిని ఫోన్ చేసి పురుగుల మందు తాగుదాం అప్పుడు మీ పెద్దలు మన పెళ్లికి ఒప్పుకుంటారని ఫోన్లో బెదిరించాడన్నారు. మా అమ్మాయి మా ఇంట్లోనే ఉండిపోయిందన్నారు. కానీ ఆనంద్ ఆత్మహత్య చేసుకున్నట్లు తరువాత గ్రామస్తుల ద్వారా తెలిసిందన్నారు. ఇప్పుడు ఆనందన్ను తామే హత్య చేసినట్లుగా ఆరోపణలు చేయడం బాధిస్తోందన్నారు. మాజీ ఎంపీ తలారి రంగయ్య వారి కుటుంబ సభ్యులతో మీడియా సమావేశంలో మా కుటుంబ ప్రస్తావన చేయడం అన్యాయంగా ఉందన్నారు.మాజీ పార్లమెంట్ సభ్యులు రంగయ్య అబ్బాయి కుటుంబ సభ్యులతో మీడియా సమావేశంలో మా కుటుంబ ప్రస్తావన చేయడం అన్యాయంగా ఉందన్నారు. సంఘటనపై పోలీసులతో విచారణ జరిపించి నిజా నిజాలు బయటపెట్టాలి తప్పా ఇలా లేనిపోని ఆరపణలతో మా అమ్మాయి జీవితాన్ని, కుటుంబాన్ని ఇబ్బందులు పెట్టొద్దని విజ్ఞప్తి చేశారు. తప్పు మా వైపు తేలితే శిక్షకు తాము సిద్ధం అన్నారు.